Published from Eluru

RNI NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




సూర్య ప్రభ వాహనంపై బద్రీ నారాయణుడుగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

ఏలూరు ELURU

సంపుటి:01 | సంచిక:157 | శనివారం | జూన్ 14, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.157 | Saturday | 14 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



## ఆహా ఈ బ్రోకర్ భార్గవ్ గాడి లీలలే వేరయా...

ఇంటి డాకుమెంట్స్ రెండు..ప్లాన్మాత్రం ఒకటి..

ప్లానింగ్ సెక్రటరీ ప్లానింగే సూపర్...

బిల్డింగ్ ఇన్స్పెక్టర్ భలే భోళా శంకరుడంటా...

టిపిఓ కు ఈ తప్పులేమి తెలియవంటా...

బ్రోకర్ గాడి బోడి సిఫార్స్ పనిచేస్తుంటే...

సిటీ ప్లానర్ చల్లగా సేద తీరతాడా. .

ఈ బ్రోకర్ భార్గవ్ గాడి బుట్టలో ఇంత మంది ఉన్నారా..

బ్రోకర్లే బిల్డింగ్ ప్లాన్ ఇప్పిస్తుంటే ఇంత మంది అధికారులెందుకో...


ఏమిటా బ్రోకర్ జోకర్ వేషాలు..

పూర్తి వివరాలు రేపటి సంచికలో

## గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు నూతన నిబంధన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. 2025 మే 31 నాటికి ఒకే సచివాలయంలో ఐదేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులకు బదిలీ తప్పనిసరిగా చేసినట్టు ప్రకటించింది. అలాగే సొంత మండలంలో పోస్టింగ్ ఇవ్వకూడదని, బదిలీ అయిన ఉద్యోగుల వివరాలను జులై 10లోగా హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్(HRMS Portal)లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. ఒకవేళ బదిలీల తర్వాత కూడా సచివాలయాల్లో ఉద్యోగులు ఎక్కువగా ఉంటే, వారిని ప్రస్తుతం ఉన్నచోటే కొనసాగిస్తారు. దీనికి సంబంధించిన పూర్తి అధికారాలను కలెక్టర్లకు అప్పగించింది. ఈ ప్రక్రియను ఈ నెల 30లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది. కొన్ని ప్రత్యేక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది.అంధులు, మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులు, 40 శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారు, క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. వీరితో పాటుగా




కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారికి కూడా ప్రాధాన్యం ఇస్తారు. ఒకవేళ భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే కనుక వారిని వీలైనంత వరకు దగ్గర ప్రాంతాలకు బదిలీ చేయాలని సూచించారు. వీరందరి బదిలీలను రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లుగా పరిగణిస్తారు.ఈ మేరకు వారందరికి ట్రావెల్ అలవెన్స్ కూడా ఇస్తారు. ఐటీడీఏ ప్రాంతాల్లో (ITDA Areas) మొదట ఖాళీలను నింపాలని, వెనుకబడిన ప్రాంతాల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. ఐటీడీఏ ప్రాంతాల నుంచి బదిలీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. బదిలీ అయిన వారి స్థానంలోకి వేరొకరు వచ్చి చేరాకే వారిని రిలీవ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల హేతుబద్ధీకరణ, బదిలీలను ఒకేసారి చేస్తోంది. ఈ బదిలీలను హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలను అనుసరించి చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం సూచనలు చేసింది.ఇప్పటికే ప్రభుత్వం జనాభా ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలను కొన్ని కేటగిరీలుగా విభజించింది. ' 'ఏ' కేటగిరి సచివాలయాల్లో ఆరుగురు, 'బీ' కేటగిరిలో ఏడుగురు, 'సీ' కేటగిరిలో ఎనిమిది మంది ఉద్యోగులను ఉంచాలి' అని నిర్ణయించింది. ఈ మేరకు బదిలీల్లో ఈ మార్గదర్శకాలను కలెక్టర్లు(Collectors) పాటించనున్నారు. ఒకవేళ హేతుబద్ధీకరణ, బదిలీల ప్రక్రియ తర్వాత సచివాలయాల్లో మిగిలిన ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్లపై పంపాలని నిర్ణయించారు. గత ప్రభుత్వం ఒక్కో గ్రామ, వార్డు సచివాలయంలో 8 నుంచి 12 మంది వరకు ఉద్యోగులను నియమించిన సంగతి తెలిసిందే

## సుప్రీం కోర్టులో కొమ్మినేని శ్రీనివాసరావుకు ఊరట

న్యూఢిల్లీ:సుప్రీంకోర్టులో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు ఊరట దక్కింది.కొమ్మినేనిని విడుదల చేయాలని సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌ల ధర్మాసనం తెలిపింది. వాక్ స్వాతంత్ర్యాన్ని రక్షించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వ్యాఖ్యానించింది. డిబేట్‌లో కొమ్మినేని నవ్వినంత మాత్రాన అరెస్టు చేస్తారా



అని ప్రశ్నించింది.అలాగైతే కేసుల విచారణ సందర్భంగా తాము కూడా నవ్వుతుంటామని, విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేని శ్రీనివాసరావుకు సంబంధం లేదని అభిప్రాయపడింది. డిబేట్లను గౌరవప్రదంగా నిర్వహించాలని సూచించింది.కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్టు చేశారని,మూడేళ్లలోపు శిక్షపడే నేరాలకు పోలీసులు ముందుగా 41 కింద నోటీసు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయని కొమ్మినేని తరఫు లాయర్ కోర్టుకు విన్నవించారు.

మిగతా 2లో

## సత్యమేవ జయతే




కొమ్మినేనికి సుప్రీంలో ఊరట లభించడంపై జగన్ స్పందన

అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో

కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట


సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు

ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్

ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారని ఆరోపణ

కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ

సుప్రీం తీర్పుతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని వ్యాఖ్య



## దంచి కొడుతున్న వర్షాలు మరో 4 రోజులు ఇదే పరిస్థితి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వెస్ట్ సెంట్రల్ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో, రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాబోయే నాలుగు రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, సముద్రంపైకి వేటకు వెళ్లొద్దని సూచించింది.ఉత్తర కోస్తాంధ్రకు ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా మీదుగా సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీని నుంచి ఛత్తీస్‌గఢ్, మరాఠ్వాడ, ఇంటీరియర్ కర్ణాటక వరకు ద్రోణి కొనసాగుతుంది. వీటి ప్రభావంతో రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

జూన్ 13 పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

శనివారం (జూన్ 14) అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

తెలంగాణలో వాతావరణం:ఈ రోజు తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. శుక్రవారం (జూన్ 13) తెలంగాణలోని నల్లగొండలో గరిష్టంగా 37 డిగ్రీలు, మహబూబ్ నగర్లో కనిష్టంగా 27.1 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.గురువారం సాయంత్రం 7 గంటల సమయానికి తూర్పుగోదావరి జిల్లా మలకపల్లిలో 64.5 మి.మీ., పల్నాడు జిల్లా మాచర్లలో 61.7 మి.మీ., కాకాణిలో 55 మి.మీ., చిత్తూరు జిల్లా రెడ్డిగుంటలో 54 మి.మీ., తిరుపతి జిల్లా భీములవారి పాలెంలో 47.5 మి.మీ. చొప్పున అధిక వర్షపాతం నమోదైంది.



## కుమారుడి అడ్మిషన్ కోసం పటాన్‌చెరు వెళ్లిన డిప్యూటీ సిఎం

ప్రజాభూమిప్రతినిధి,పటాన్ చెరు అర్బన్ :

ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు.

## కేటిఆర్‌కు ఎసిబి మరోసారి నోటీసులు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్ :



బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటిఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) శుక్రవారం మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16 న ఉదయం 10.00 గంటలకు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఫార్ములా-ఈ రేసు కేసులో గత నెల 26న ఎసిబి నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే విదేశీ పర్యటన ఉండటంతో తాను విచారణకు హాజరుకాలేనని కేటిఆర్ తెలిపారు. దీంతో మరోసారి ఎసిబి ఆయనకు నోటీసులు జారీ చేసింది.

## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం

ప్రమాదం జరిగిన 28 గంటల్లోనే ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్) లభ్యం




ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) స్వాధీనం

విచారణకు ఈ పరికరం అత్యంత సహాయకారి అన్న కేంద్ర మంత్రి

కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడి

ప్రజాభూమి

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. మృత్యుంజయుడిని పరామర్శించిన ప్రధాని మోదీ



గుజరాత్ రాష్ట్రంలో ఘోర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియాబోయింగ్ ఏ-171లో ప్రయాణిస్తున్న 242 మందిలో 241 మంది మరణించారు. అయితే, ఒకే ఒక్కరు రమేశ్ విశ్వాస్ కుమార్ బుచర్వాడ త్రుటిలో ప్రమాదం నుంచి బయ టపడి మృత్యుంజయుడిగా నిలిచారు. ప్రస్తుతం అతను అహ్మదాబాద్‌లోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో నేడు రమేశ్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. శుక్రవారం ఉదయం ప్రమాద స్థలిని సందర్శించిన మోదీ.. అక్కడి నుంచి నేరుగా సివిల్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. ఈ క్రమంలో విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డ రమేశ్‌ను కూడా మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అతడికి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

## ఇరాన్-ఇజ్రాయిల్ ఉద్రిక్తతతో భారీగా పెరగనున్న పెట్రోల్ ధర




పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతాయా... అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది... ఇప్పటికే పెట్రోల్ ధరలు దాదాపు 100 రూపాయలు పైన ఉన్న నేపథ్యంలో.. ఇప్పుడు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం చెప్పవచ్చు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ అత్యధికంగా పశ్చిమాసియా దేశాల నుంచే లభిస్తుంది అన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తుల పైన దీని ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా అరేబియా సముద్రంలో చమురు సరఫరా చేసే నౌకల స్వేచ్ఛగా తిరగడానికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. తద్వారా ముడిచమురు సరఫరా అనేది నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది తద్వారా క్రూడ్ ఆయిల్ ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇరాన్, ఇరాక్, కువైట్, సౌదీ వంటి దేశాల నుంచి మన దేశానికి పెద్ద ఎత్తున క్రూడ్ ఆయిల్ సరఫరా అవుతుంది. ఈ సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది.బ్రెంట్ ముడి చమురు ధరలు 9 శాతానికి పైగా పెరిగి, బ్యారెల్‌కు 75.61 డాలర్ల సమీపానికి చేరుకోవడంతో శుక్రవారం భారత ఈక్విటీ మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. గల్ఫ్ దేశాల్లో ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల పెరుగుతున్న యుద్ధ సంక్షోభం ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్ అంతటా కనిపించాయి, ముడి చమురుతో కనెక్షన్ ఉన్న స్టాక్‌లు భారీగా పతనం అయ్యాయి.ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీలు క్రూడ్ ఆయిల్ పెరుగుదల భారాన్ని మోయాల్సి ఉంటుంది. ముడి చమురు కొనుగోలు ఖర్చులు పెరగడం వల్ల పెట్టుబడిదారులు లాభాల మార్జిన్లు తగ్గుతాయనే భయంతో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (BPCL) షేర్లు 4 శాతం, హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ( HPCL) దాదాపు 4.5 శాతం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (IOC) దాదాపు 3 శాతం క్షీణించాయి.ఏవియేషన్ రంగం, పెయింట్స్, జిగురు పదార్థాలు, టైర్లు వంటి ముడి చమురు ఆధారిత పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. ONGC, ఆయిల్ ఇండియా వంటి చమురు ఉత్పత్తి కంపెనీల షేర్లు దెబ్బతినే ప్రమాదం ఉందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ డాక్టర్ VK విజయ కుమార్ అన్నారు .మరోవైపు బ్రెంట్ క్రూడాయిల్ ధర భారీగా పెరిగిన నేపథ్యంలో డీజిల్ పెట్రోల్ ధరలు కూడా భారీగా పెరిగే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. గడచిన కొన్ని నెలలుగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం లేదు. తిరంగా ఉంటు న్నాయి. అయితే ప్రస్తుతం క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఈ రేట్లపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## సుప్రీం కోర్టులో కొమ్మినేని శ్రీనివాసరావుకు ఊరట

మొదటిపేజీ తరువాయి

నోటీసు ఇవ్వకుండానే అక్రమంగా అరెస్టు చేశారని,సుప్రీంకోర్టు తీర్పును పోలీసులు పాటించ లేదన్నారు.డిబేట్‌లో గెస్ట్ (విశ్లేషకులు) చేసిన వ్యాఖ్యలకు యాంకర్ ఎలా బాధ్యత వహిస్తారని, అలాంటి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయొద్దని గెస్ట్‌ను కొమ్మినేని నియంత్రించారని, ఆయన ఆ వ్యాఖ్యల్ని సమర్థించలేదన్నారు. శ్రీనివాసరావును తెలంగాణలో అరెస్టు చేసి 331 కిలోమీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్‌లో రిమాండ్ చేశారన్నారు.కొమ్మినేనిని ట్రాన్సిట్ రిమాండ్ తీసుకోలేదని ఆయన సీనియర్ జర్నలిస్టు, ఎలాంటి నేర చరిత్ర లేదని లాయర్ కోర్టుకు తెలిపారు. శ్రీనివాసరావు 70 ఏళ్లకు పైబడిన సీనియర్ సిటిజన్ల ర్యాప్తు నుండి తప్పించుకునే ప్రయత్నం చేయలేదన్నారు. స్థానిక కోర్టులో కొమ్మినేని తరఫున లాయర్‌ను అనుమతించలేదని, సహజ న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కు ఆర్టికల్ 19, 21 ,22(1)ను ఉల్లంఘించారని ప్రజాస్వామ్య నాలుగో స్తంభమైన మీడియా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తున్నారని, అక్రమ అరెస్టుతో ఆయన జీవించే హక్కు(right to life)కు భంగం కలిగిందన్నారు. ఈ వాదనల్ని పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కొమ్మినేని విడుదలకు అనుమతించింది.అమరావతి మహిళల్ని కించపరిచేలా ఓ న్యూస్ ఛానల్ డిబేట్‌లో వ్యాఖ్యలు చేశారంటూ గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుతో పాటుగా విశ్లేషకుడు కృష్ణంరాజులపై కేసు నమోదైంది.ఈ క్రమంలో ఈ నెల 9న సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు.అక్కడి నుంచి గుంటూరు(Guntur)కు తరలించి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అయితే కొమ్మినేని తరఫున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా ఆయన్ను ధర్మాసనం విడుదల చేయాలని ఆదేశించింది.

## సత్యమేవ జయతే

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు."సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు. వాటిని పట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

అహ్మదాబాద్:అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది.విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధృవీకరించారు.ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు.ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు.ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.

## నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది: రోజా

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో శుక్రవారం నాడు ఊరట లభించింది. ఆయన అరెస్ట్‌ను అక్రమమైనదిగా సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అంతేకాకుండా, శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ పరిణామంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని గారి అరెస్ట్‌ను అక్రమమని సుప్రీంకోర్టు తేల్చింది. వెంటనే విడుదల చేయాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో సంబంధం లేదంటూ న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీపై విషప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధంలాంటి తీర్పు" అని రోజా తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కొమ్మినేని అరెస్ట్‌పై సుప్రీంకోర్ట్ తీర్పు చారిత్రాత్మకం

వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:



సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్‌పై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరిచారంటూ లేని దానిని ఆపాదిస్తూ కూటమి పార్టీల నేతలు తాము చేసిన బురద రాజకీయంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాం గంతో అరాచకం సృష్టించాలనుకుంటే కుదరదనే విధంగా సుప్రీంకోర్ట్ తీర్పు ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టిందని అన్నారు. ఇంకా ఆమె ఎమన్నారంటే... ఈ దేశంలో ప్రజాస్వా మ్యాన్ని కాపాడుతూ, పత్రికాస్వేచ్ఛను పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ కొమ్మినేని అరెస్ట్‌పై ఇచ్చిన ఉత్తర్వులను ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. వారి సొంత రెడ్‌బుక్ రాజ్యాంగాలు చెల్లవు, భారత రాజ్యాంగం ప్రకారమే ఎవరైనా పాలన చేయాలని మరోసారి సుప్రీంకోర్ట్ తన తాజా ఉత్తర్వులతో చెప్పినట్లయ్యింది. ఏపీలో ఏడాది పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు. అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెగబడ్డారు. తన అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, సాక్షి మీడియా కార్యాలయాలపై దాడులతో ఒక అరాచకాన్ని సృష్టించారు.

అటువంటి భయానక పరిస్థితుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ ఈ రోజు వెలువరించిన తీర్పు చంద్రబాబు అరాచకాలకు గొడ్డలిపెట్టు. గడిచిన మూడు రోజులుగా మహిళలను అవమానించారనే వక్రీకరణలను ఆపాదిస్తూ వైయసార్‌సీపీ, వైయస్ జగన్, ఆయన సతీమణి భారతమ్మ, సాక్షిమీడియా పైనా, సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుపైనా చేసిన దుష్ప్రచారం, కూటమి ప్రభుత్వ కుట్రలు సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో మొత్తం దేశమంతా తెలిసింది. ఇటువంటి దుర్మార్గానికి పాల్పడిన వారంతా వైయస్ జగన్, వైయస్ భారతమ్మకు క్షమాపణలు చెప్పాలి. ఈ వివాదాన్ని రెచ్చగొట్టేలా చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ ఇప్పటికైనా సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో తన బుద్ధి మార్చుకోవాలి. బాధ్యతాయుతమైన మహిళా మంత్రులు పోలీస్ స్టేషన్‌లకు వెళ్ళి ఫిర్యాదులు ఇచ్చి, తప్పుడు కేసులు బనాయించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఇటువంటి తప్పుడు విధానాలకు పాల్పడినందుకు వారు తమ పదవులకు రాజీనామా చేయాలి.

## 'వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ పనితీరు అద్భుతం'

మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు



ప్రజాభూమిప్రతినిధి, గుంటూరు:

తమ పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం అక్రమంగా బనాయిస్తున్న కేసుల విషయంలో వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తోందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ప్రశంసించారు.గుంటూరులో జిల్లా వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ సదస్సు నిర్వహించారు. ఇందులో అంబటి రాంబాబు, పోతిన మహేష్, మాజీ ఎంపీ మాదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతో పాటు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్తలు పాల్గొన్నారు. వీరితో పాటు ఏడు నియోజకవర్గాల నుంచి న్యాయవాదులు భారీ స్థాయిలో తరలివచ్చారు.

దీనిలోభాగంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ.. 'కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు నాయకులు పై తప్పుడు కేసులో బనాయిస్తోంది. ఒక్కొక్కరి పైన 10 కేసులు తక్కువ పెట్టడం లేదు. పార్టీ నాయకుల్ని కార్యకర్తలని వేధించాలన్న లక్ష్యంతోనే అక్రమ కేసులతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం బనాయించే అక్రమ కేసులపై వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అద్భుతంగా న్యాయపోరాటం చేస్తుంది. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు, నాయకులకు లీగల్ సెల్ అండగా ఉండి మేమున్నాము అనే భరోసా కల్పిస్తోంది. గుంటూరు జిల్లా లీగల్ సెల్ అద్భుతంగా పనిచేస్తుంది వారికి అభినందనలు' అని పేర్కొన్నారు.రాష్ట్రంలో హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది.. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని వైఎస్సార్‌సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఆస్తులు ధ్వంసం చేశారు. ప్రభుత్వం పథకం ప్రకారమే అక్రమ కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులపై వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ ప్రతినిధుల న్యాయపోరాటం అద్భుతం' అని కొనియాడారు.

### ఇవి పథకం ప్రకారం చేసే దాడులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం.. వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై దాడులు చేస్తోంది. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. సోషల్ మీడియా వారి పైన కూడా ఒక్కొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు పెట్టి రాష్ట్రమంతా తిప్పారు. ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరానికి పాల్పడుతోంది. ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులపై వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ వైయస్ జగన్ ఆదేశాలతో న్యాయపోరాటం చేస్తుంది. పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ కాపాడుకుంటుంది. పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారందరినీ పార్టీ కచ్చితంగా గుర్తుపెట్టుకుంటుంది' అని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి స్పష్టం చేశారు.

### అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టారు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అరాచకం మొదలుపెట్టిందని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ నాయకులు సుదర్శన్‌రెడ్డి ధ్వజమెత్తారు. 'వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులు చేశారు. చాలామంది కార్యకర్తలు ఊర్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు. అప్పుడప్పుడు వాళ్లు తిరిగి ఫంక్షన్లకు వచ్చిన వాళ్లపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు. లీగల్ సెల్ .. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటుంది.. రక్షిస్తుంది. కూటమి నేతలు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయట్లేదు అని ప్రశ్నించినందుకు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు నమోదు చేశారు. ఒక్కొక్కరిపై 15 నుంచి 20 కేసులు నమోదు చేసి రాష్ట్రమంతా తిప్పారు. కష్ట కాలంలో పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుంది' అని ఆయన తెలిపారు.

## ఎక్కడ పాత్రికేయునికి ఇబ్బంది కలిగిన నేనున్నాను" గంట్ల శ్రీనుబాబు

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



అక్కిరెడ్డిపాలెం ఏరియా విలేఖరి రామకృష్ణ గురువారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు. ఆయన గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. నగరంలోని కంచరపాలెం వద్ద ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచారు. రామకృష్ణ దశాబ్దానికి పైగా వివిధ పత్రికల్లో పనిచేశారు, ప్రస్తుతం ఆయన సాక్షి పత్రికలో అక్కిరెడ్డిపాలెం ఏరియా విలేఖరిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో సభ్యులుగా ఉన్నారు. ఆయన మృతి పట్ల జర్నలిస్టు సంఘాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, "ఎక్కడ ఎవొక్క పాత్రికేయునికి ఇబ్బంది కలిగిన నేనున్నాను" అని ఆర్థిక సహాయం తో పాటు ఆపన్న హస్తం అందిస్తున్నట్లు తెలిపారు.రామకృష్ణ అంత్యక్రియలు శుక్రవారం ఉదయం కంచరపాలెం లో నిర్వహించబడనున్నాయి, అని ఆయన కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## రెడ్డికంచరపాలెం లో విషాదం...

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



కుటుంబ కలహాల కారణంగా భార్యను డంబుల్ తో కొట్టి హత్య చేసిన భర్త...అనంతరం తాను కూడా ఉరివేసుకొని మృతి అనాధలైన ఇద్దరు పిల్లలు... వివరాలు నందిగామ గోపీనాథ్, , వయసు 42, పెయింటింగ్ పనులు చేస్తాడు, రాత్రి తన భార్య అయిన వెంకటలక్ష్మి, వయసు 39,తనపై పెట్టిన పోలీస్ స్టేషన్ కేసును వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి చేయడంతో తిరస్కరించని భార్య.ఇద్దరికి మధ్య వివాదం రాత్రి 2:30 వరకు భార్య వెంకటలక్ష్మి ఇంట్లో ఉన్న డంబుల్ తో తల మీద కొట్టి చంపి మధ్య గదిలో గడియ పెట్టుకొని గోపీనాథ్ కూడా ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని మృతి దర్యాప్తు చేస్తున్న కంచరపాలెం పోలీసులు...

## పిలిచిన చాలు హాజరయ్యే నాయకుడు -నాగరాజు!

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




జీవీఎంసీ 32వ వార్డులో పలు ప్రాంతాలలో స్ట్రీట్ లైటింగ్ మరియు ఎలక్ట్రికల్ వైరింగ్ సమస్యలపై స్థానిక ప్రజలు ఫిర్యాదు చేయడంతో, విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు, కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు వెంటనే స్పందించారు.డాక్టర్ నాగరాజు తాను స్వయంగా సమస్యలున్న ప్రాంతాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులను వెంట తీసుకెళ్లి, వెంటనే చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ:"మాస్ లీడర్ అంటే కందుల నాగరాజు . అందరికీ అందుబాటులో ఉంటారు. పిలిచిన వెంటనే స్పందించే నాయకుడు. అందుకే పార్టీ గుర్తు లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిచారు," అంటూ ప్రశంసలు కురిపించారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ"ప్రజల సంక్షేమమే నాకు ప్రాధాన్యం. సమస్య ఎదురైతే వెంటనే స్పందించి పరిష్కరించడం నా బాధ్యతగా భావిస్తున్నాను," అని పేర్కొన్నారు.ప్రజల ఫిర్యాదులకు తక్షణ స్పందనసమస్య ప్రాంతంలో ప్రత్యక్ష పర్యటసంబంధిత అధికారులతో కలిసి తక్షణ పరిష్కారం

## ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా నరసింహమూర్తి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శిగా నరసింహమూర్తి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం హిందూపురం మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.పీ శ్రీకాంత్, కార్యదర్శి ఎం.పీ. దీపక్, ఉపాధ్యక్షులు పి శ్యాంబాబు, కోశాధికారి ఆదిశేషు, సహాయ కార్యదర్శి నాగ నిఖిల్, సభ్యులు జి.ఎల్. మల్లికార్జున తదితరులు కార్యదర్శిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వ్యాపారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కు వెండి కాసుల హారం అందజేత

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలోని పాత బస్టాండ్,ఎస్ ఎల్ వి మార్కెట్లో గల మేడ రవిచంద్ర ప్రసాద్ ఉషా దంపతులు వ్యాపారం చేసుకుంటూ ఉన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి దాదాపు75000 రూపాయల విలువచేసే వెండి కాసుల హారమును ఆలయ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ కు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ తో పాటు జింక రాజేంద్రప్రసాద్ దంపతులకు కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం అర్చకులు రాజేష్ ఆచార్యుల ద్వారా దంపతుల పేరిటన అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు.

## ఆలయానికి విరాళం అందజేత

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయమునకు పలువురు విరాళము, బియ్యము ఇచ్చి తమ దాతృత్వమును చాటుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని పాండురంగ స్వామి వీధిలో గల బంధనాథం సరోజమ్మ,లేటు వెంకటేశులు గురు పౌర్ణమి సందర్భంగా అన్నదానం కొరకు 28 బియ్యం పాకెట్లను ఆలయ కమిటీ వారికి అందజేశారు. అంతేకాకుండా వీరు శివాలయ నిర్మాణం కొరకు 75 వేల రూపాయలను కూడా ఇవ్వడం జరిగిందని. తదుపరి ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమానికి కూడా విరాళం ఇవ్వడం జరుగుతున్నదని వారు తెలిపారు. అనంతరం సత్యసాయి నగర్ కు చెందిన ఏ. నారాయణమ్మ అన్నదానం కొరకు పదివేల రూపాయల నగదును కమిటీ వారికి అంద చేశారు.ఈ సందర్భంగా ఆలయ శిరిడి సాయి బాబా సేవ సమితి అధ్యక్షుడు కె. వీరనారాయణ, ఉపాధ్యక్షులు టి.సి. నారాయణ రెడ్డి, కార్యదర్శి సి. రామలింగయ్య, ఉప కార్యదర్శి జి సి నాయుడు, కోశాధికారి జె సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ లు దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ,వారి పేరిటన ఘనంగా ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి సత్కరించారు.

## విశ్వబ్రాహ్మణ ఐక్యత చాటాలి

ప్రజాభూమిప్రతినిధి, విశాఖ:



ఆంధ్రప్రదేశ్ ఆంధ్ర రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

విశాఖపట్నం జిల్లా కూర్మన్నపాలెం లో ఉన్నటువంటి హాల్లో రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు అధ్యక్షతనసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశంలో అజెండా అంశాల్లో ప్రత్యేకంగా రాష్ట్రంలో వైసీపీ పార్టీ గానీ తెలుగుదేశం పార్టీ గాని పూర్తిస్థాయిలో విశ్వబ్రాహ్మణ జనాల్ని చాలా తక్కువ చేసి చూపించిన సందర్భంలో ప్రభుత్వానికి విశ్వబ్రాహ్మణ కులంలో ఎంతమంది ఉన్నారు అనేది పేర్లు వారి ఫోన్ నెంబర్లు ఆధార్ నెంబర్ తో సహా ఇచ్చే విధంగా రెండు నెలల లోపల అన్ని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పూర్తిస్థాయిలో నివేదికలో ప్రభుత్వానికి సమర్పించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. సెప్టెంబర్ 17 విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాల సందర్భంగా ప్రభుత్వ పక్షాన కార్యాచరణ చేస్తున్నారు కాబట్టి రాష్ట్రస్థాయిలో ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో యజ్ఞమహోత్సవం నిర్వహించిన విధంగా అమరావతిలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహించి ప్రభుత్వ పెద్దల్ని గౌరవ ముఖ్యమంత్రి వర్యులను మరియు మంత్రులు ఆహ్వానించే విధంగా చేయాలని చెప్పి తీర్మానం చేయడమైనది.

గత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏదైతే నిర్ణయం తీసుకున్నాము జీకే ఆనంద్ కుమార్ ఆహ్వాన సంఘం ఎలక్షన్ నిర్వహించే దానికి వారు పూర్తిస్థాయిలో కేసులు ఉపసంహరించుకుని వారు వచ్చినట్లయితే ఎలక్షన్స్ వెళ్లడానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని వారు ఎట్టి పరిస్థితుల్లో కూడా జిల్లాలకు వెళ్ళటం జిల్లాలకు ఇన్ కేస్ వెళితే జిల్లా నాయకత్వం దానిని యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని తీర్మానం చేయడం జరిగింది. ఈరోజు ఒక సంవత్సరం కూటమి ప్రభుత్వం ఏర్పడి సంబరాలు చేసుకుంటున్నటువంటి పరిస్థితిలో ఈరోజు రాష్ట్ర కార్యవర్గం అంతా కూడా ఏదైతే విశ్వబ్రాహ్మణ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్ ప్రకటించారు. వాటిలో ఒక్క విషయాన్ని కూడా ఇంతవరకు నిర్వహించకపోవడం ప్రభుత్వం చేయకపోవటాన్ని అందరూ చాలా తీవ్రంగా ఆలోచన చేసినటువంటి విధానాన్ని దీనిని ప్రభుత్వానికి తెలియజేసే దానికి అదే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ప్రతి నియోజకవర్గంలో కూడా నియోజకవర్గంలో కమిటీ ద్వారా ప్రభుత్వానికి రిప్రెజెంటేషన్ లు ఇచ్చే విధంగా రాష్ట్రస్థాయిలో ప్రభుత్వానికి ఇచ్చే విధంగా అలాగే జిల్లా కలెక్టర్ల ద్వారా కూడా ప్రభుత్వానికి పంపించే విధంగా కార్యాచరణ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వెంటనే స్పందించి వారు ఏవైతే హామీలు ఇచ్చారో మన కొత్తగా ఏం అడుగుతున్నది లేదు ఎలక్షన్ ముందు మీరు ఇచ్చినటువంటి హామీలనే నిర్వర్తించాలని వెంటనే ఇవ్వాలని విశ్వబ్రాహ్మణ జాతిని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుచున్నాము.

కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం క్రమశిక్షణ చైర్మన్ పాపయ్య చారి, సభ్యులు గోడి నరసింహాచారి, విశాఖ జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దిమిలి రాజేష్, మన్యం జిల్లా అధ్యక్షులు గౌరీ శంకర్, విజయనగరం జిల్లా అధ్యక్షులు మొగడ వెంకటరమణ, కాకినాడ జిల్లా అధ్యక్షులు పెంటి నాగరాజు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సింహాద్రి ధనంజయ చారి,ఇతర రాష్ట్ర సభ్యులు శోభన్ బాబు, కాకుమాను వెంకట వేణు, విశాఖపట్నం,అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల నుంచి విశ్వబ్రాహ్మణ జాతీయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎన్ యు జెయూనియన్ సభ్యులకు రూ .15 లక్షలు ప్రమాద భీమ పత్రాల పంపిణీ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ విశాఖ యూనిట్ ఎంతో క్రమశిక్షణతో నడుచుకుంటున్నారని, మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని మిగతా యూనియన్లకు ఆదర్శప్రాయమని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్(ఇండియా) ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం అభినందించారు. గురువారం పీఎం పాలెం లో విశాఖ జాప్ యూనియన్ అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించి బోకే అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం మాట్లాడుతూ విశాఖపట్నంలో యూనియన్ సభ్యులకు 15 లక్షల రూపాయల ప్రమాద బీమా అందజేయడం చాలా అభినందనీయమని , తన చేతి మీదగా పత్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషించవలసిన విషయమని కొనియాడారు.అధ్యక్షులు శ్రీనివాస్ ఒక అడుగు ముందుకు వేసి తన సభ్యులకు ప్రమాద బీమా అందజేయడం చాలా మంచి విషయమని, ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని ఆయన సూచించారు. విశాఖ యూనియన్ అధ్యక్షులు సింగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం ను కలుసుకొని వారిని సత్కరించుకోవడం చాలా అదృష్టమని వారి అనుభవం యూనియన్కి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. వర్కింగ్ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది సభ్యులకు 15 లక్షల రూపాయల ప్రమాద భీమా పత్రాల పంపిణీ ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి మీనాక్షి సుందరం చేతుల మీదుగా తీసుకోవడం చాలా ఆనందదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు కనక రాజు ఆర్గనైజింగ్ సెక్రెటరీ వడ్డాది వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ గురుపూటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి . ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం..

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



జాబ్ వ్యవస్థాపకులు ఉప్పల్ లక్ష్మణ్ నిరంతరం పాత్రికేయుల సమస్యలపై ఉద్యమిస్తున్న యోధుడని ఎక్కడ రాజీ పడకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం శ్రమిస్తూ లక్ష్మణ్ చేస్తున్న సేవలను ఎన్ యు జె జాతీయ ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం కొనియాడారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్. యు. జె) ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం మూడు రోజుల పర్యటనకు నగరానికి వచ్చారు. నగరానికి వచ్చిన రవి మీనాక్షి సుందరంను ఎన్ యు జె జాతీయ కార్యదర్శి బి ఎస్ ఎస్ శశి, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అవనపు సత్యనారాయణ, జాప్ రాష్ట్ర సభ్యులు గోపాల్ వర్మ, జాప్ విశాఖ జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శి కె.ఎం. కీర్తన్, కార్యనిర్వాహ కార్యదర్శి రాపర్తి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పృధ్వి సత్యదేవ్, గుణరంజన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్. యు. జె .ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఎన్ యు జె జాతీయ ప్రధాన కార్యదర్శిగా దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చూపిన చొరవ అభినందనీయమని కొనియాడారు. ఎన్ యు జె జాతీయ కార్యదర్శి బి ఎస్ ఎస్ శశి, జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అవనపు సత్యనారాయణ, జాప్ విశాఖ జిల్లా యూనిట్ ప్రధాన కార్యదర్శి కె.ఎం. కీర్తన్ లు మీనాక్షి సుందరంతో సుదీర్ఘంగా చర్చించి పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. దీనికి ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం సానుకూలంగా స్పందించారని జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ పని చేస్తున్నామని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఎన్.యు.జె. జాతీయ నాయకులు శశి, జాప్ నాయకులు సత్యనారాయణ కె ఎం కీర్తన్ లు మాట్లాడుతూ తాము చెప్పిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రవి మీనాక్షి సుందరం హామీ ఇచ్చారన్నారు. మీనాక్షి సుందరం సానుకూలంగా స్పందించిన పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాబ్ వ్యవస్థాపకులు ఉప్పల్ లక్ష్మణ్ నిరంతరం పాత్రికేయుల సమస్యలపై ఉద్యమిస్తున్న యోధుడని తెలిపారు. ఎక్కడ రాజీ పడకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం శ్రమిస్తూ లక్ష్మణ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఎన్ యు జె జాతీయ ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరంను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు కలిసి అభినందనలు తెలిపారు. మీనాక్షి సుందరము పలువు జర్నలిస్టులు ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాల అందజేశారు.

## మైనర్ బాలికను గర్భవతిని చేసి ముఖం చాటేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అనుచరుడు

ఏడు నెలల గర్భవతిని చేసి ఆసుపత్రిలో అబార్షన్ చేయించిన నిందితుడు
పెళ్లి చేసుకోమంటే కులం తక్కువ దానివంటూ దూషిస్తూ వైనం
ఎమ్మెల్యే అనుచరుడు కావడంతో ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయని పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




కూటమి పాలనలో రోజురోజుకు మహిళలు బాలికలు పై అత్యాచారాలు , హత్యలు పెచ్చు మీరుతున్నాయి. పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి కులం పేరుతో బాలికను మోసం చేసిన సంఘటన రాజమహేంద్రవరం లో సంచలనం కలిగించింది. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అనుచరుడు కావడంతో పోలీసులు కేసులు కట్టకుండా దర్జాగా తిరుగుతూ మైనర్ బాలికను ఇబ్బందులు పడుతున్న సంఘటన రాజమండ్రి నగరంలో చోటు చేసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మార్తి లక్ష్మి కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం

రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట గ్రామానికి మైనర్ బాలిక ని గత 2 సంవత్సరాలు కాలంగా మోరంపూడి ప్రాంతానికి చెందిన పులపర్తి సత్యదేవ్ అనే యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని శారీరకంగా లోబర్చుకొని గర్భవతిని చేశాడని తెలిపారు. 2024 నవంబర్ నెలలో మైనర్ బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా వైద్య పరీక్షలు చేసిన డాక్టర్ మైనర్ బాలిక 6వ నెల గర్భవతి అని నిర్ధారించారని తెలిపారు. పులపర్తి సత్యదేవ వద్దకు వారు వెళ్ళి అమ్మాయిని పెళ్ళి చేసుకోమ అడిగినట్లు తెలిపారు. అయితే నేను ఇప్పుడు స్వామి మాల లో ఉన్నాను కాబట్టి నేను మాల తీసే లోపులో మీ అమ్మాయికి అబాషన్ చేయించమని, దానికి సంబంధించిన ఆసుపత్రి (సి ఇ మ్) ధవళేశ్వరం లో 2024 డిసెంబర్ 17 వ తేదిన మైనర్ బాలికను అసుపత్రిలో జాయిన్ చేయించి అబాషన్ చేయించామని వివరించారు. మైనర్ ని పెళ్ళి చేసుకోమని అడుగగా అప్పటి నుంచి పులపర్తి సత్యదేవ ఆచూకి తెలియడం లేదని తెలిపారు. ఈ సంఘటనపై బొమ్మూరు సి ఐ ని కలిసి ఫిర్యాదు చేసామని అన్నారు. బాలికను మోసం చేసిన యువకుడు ఎమ్మెల్యే అనుచరుడు కావడంతో పోలీసులు కేసు నమోదు చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మైనర్ బాలికను మోసం చేసి గర్భవతిని చేసిన సంఘటనపై పోలీసులు వెంటనే దర్యాప్తు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. బాలికను పెళ్లి చేసుకోమంటే పెద్దల సమక్షంలో సెటిల్మెంట్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని బాలికకు చట్టప్రకారం న్యాయం జరగాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు కోరారు. మైనర్ బాలిక కు అబార్షన్ చేసిన డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి గాండ్ల, తెలుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సంకిస భవానీప్రియ, మాజీ కార్పొరేటర్ మజ్జి నూక రత్నం, కాటం ప్రియాంక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవతను చాటుకున్న సందా రాఘవ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణ ప్రముఖులు, టిడిపి నాయకులు అయిన సందా రాఘవ మరోసారి తన మానవతను చాటుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి కోఆర్డినేటర్ కేశగాల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ లో అనారోగ్యంతో మృతి చెందిన దేవాంగం చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలలు వేసి, సంతాపం ప్రకటించి,తల్లిని పరామర్శించి, అంత్యక్రియలు నిర్వహించుకొనడానికి 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారు అందించారు.ఈ కార్యక్రమంలో 29, 30 వార్డులకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకులు సదాశివ,బెల్లం తిరుపాల్,చెన్నప్ప, నారాయణస్వామి, అశ్వర్థ నారాయణ, ఆది,తదితరులు పాల్గొన్నారు.

## డిఎన్ఆర్ కళాశాల లోకల్ చాప్టర్ ఆస్పిరంట్ అవార్డు కి ఎంపిక.

### -కళాశాల పాలకవర్గ అధ్యక్షులు గోక రాజు నరసిహరాజు.

భీమవరం ప్రజాభూమి



కేంద్ర మానవ వనరుల శాఖ ఆద్వర్యంలో కొనసాగే జాతీయ సాంకేతికత మెరుగు పరచబడిన అభ్యాసన కార్యక్రమం (ఎన్.పి.టి. ఈ .ల్.)లో కొత్త కోర్సులు చేయడంలో భీమవరం డి.ఎన్. ఆర్. ఇంజినీరింగ్ కళాశాల మందంజలో ఉందని జులై నెల 5వ తారీఖున ఐఐటి మద్రాస్ లో జరిగే ప్రతిష్టాత్మకమైన లోకల్ చాప్టర్ ఆస్పిరంట్ అవార్డు కి ఎంపికైదని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు గోక రాజు నరసిహరాజు శుక్రవారం తెలిపారు..ఇందులో భాగంగా ఈ.సి.ఈ.విభాగానికి చెందిన అధ్యాపకుడు కె. శేఖరబాబుకు మోటివేటెడ్ లెర్నర్ ,బిలివర్ మరియు టాప్ పెర్ఫార్మింగ్ మెంటార్ స్టార్ అవార్డులు అలాగే ఈ.సి.ఈ. విభాగాధిపతి డాక్టర్ .కె. వేణుగోపాల్ కు బిలివర్ స్టార్ అవార్డు వచ్చిందని, వారిని కళాశాల పాలకవర్గ అధ్యక్షులు గోక రాజు నరసిహరాజు అభినందించారు .ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి శ్రీ గాదిరాజు సత్యవారాయణ రాజు (బాబు) మాట్లాడుతూ నూతన కోర్సులు గురించి తెలుసుకుని విద్యార్థులకు బోధించడానికి (ఎన్.పి.టి. ఈ. ల్.) ఎంతో దోహదపండుతుందని అన్నారు. ఈ కోర్స్ లు చేయడానికి కళాశాల ఎంతో ప్రోత్సహిస్తుందని తెలిపారు ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. అంజన్ కుమర్ మాట్లాడుతూ తాను కూడా ఈ కోర్సులు చేయడంలో ముందుంటూ అందరికి మార్గ దర్శకంగా నిలబడుతూ మేనేజ్మెంట్ వారి ఆదేశాలకు అనుగుణంగా ముందుకు సాగుతున్నాను అని పలికారు ఈ సమవేశంలో డి.ఎన్.ఆర్. కళాశాల కార్య వర్గ సభ్యులు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వి .స్. వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండుగ వాతావరణం లో దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ.

ప్రజాభూమి, వేలేరుపాడు



నూతనంగా ప్రారంభమైన పాఠశాలల్లో శుక్రవారం తెలుగుదేశం ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో నిర్వహించారు. జడ్.పి .హెచ్.ఎస్ జిల్లా పరిషత్ పాఠశాలలో నూతనంగా విధులు చేపట్టిన హెచ్ఎమ్ సిహెచ్ వివి సత్యనారాయణ ను మరియు నూతనంగా జాయిన్ అయినా మరో ఏడుగు ఉపాధ్యాయులను తెలుగుదేశం నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలకడం జరిగింది. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ డ్రెస్ మరియు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులకు తల్లికి వందనం పథకం తల్లుల బ్యాంక్ అకౌంట్ లలో జమ అయిన సంగతిని కూడా వివరించడం జరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంలో సన్న బియ్యంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారనీ, తెలుపుతూ ఆ పథకాన్ని కూడా ప్రారంభించడం జరిగింది. భోజనం వంటశాలను పరిశీలించి పిల్లలకు పరిశుభ్రమైన మంచి రుచిగల భోజనాన్ని అందించాలని వంట పాత్రలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని బృందం సభ్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ బేతి శ్రీను, మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, కొమ్మన వెంకటేశ్వరరావు ,పసుపులేటి లక్ష్మయ్య, కట్టం రాంబాబు,కరటూరి రాధాకృష్ణ,కుకునూరు రాంబాబు,సత్తిబాబు, సరిహద్దుల వీర్రాజు, ఆకుల దొరబాబు, గోపు పెంటారావు, ఎస్కే పాషా , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల కోసం జూన్ 16వ తేదీన అంగన్వాడీల ధర్నా

ప్రజా భూమి, బుట్టాయగూడెం.




అంగన్వాడీ వర్కర్ల పిల్లలకు తల్లికి వందనం, రేషన్ కార్డులు, తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 16వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఐఎఫ్టియు పిలుపునిచ్చాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు నాయకుడు కె.వి.రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ లందరూ పేద కుటుంబాలకు చెందినవారని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎంతో అవసరం అన్నారు. అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు మండల అధ్యక్షురాలు పుష్ప మాట్లాడుతూ 12వేల లోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అన్నారు. అంగన్వాడి వర్కర్లకు రూ .11500, హెల్పర్, మినీ వర్కర్లకు రూ .7000 మాత్రమే వేతనంగా ఇస్తున్నప్పటికీ అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు అయిందనే కారణంగా సంక్షేమ పథకాలు అందించడం లేదని వాపోయారు. అతి తక్కువ వేతనాలకు, ఎంతో విలువైన సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు తల్లికి వందనం, రేషన్ కార్డులు, రిటైర్మెంట్ పెన్షన్, తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల 16వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో అంగనవాడి వర్కర్లు, హెల్పర్లు,మినీ వర్కర్లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకురాలు రామలక్ష్మి, మంగాయమ్మ, లలిత, వెంకాయమ్మ, టి దివ్య జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి: సిపిఐ




ప్రజాభూమి, వేలేరుపాడు

అనాదిగా గిరిజనులు సాగు చేసుకుంటున్న కోడి భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మున్నేరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మడివి కామయ్య అధ్యక్షతన జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో మునీర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం సమంజసం కాదన్నారు. పట్టాల కార్యక్రమం పూర్తిచేసి వారికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సబ్సిడీపై విత్తనాలు ,ఎరువులు, వ్యవసాయ పరికరాలను అందించాలని పేర్కొన్నారు. జూలై 5 ,6 ,7 తేదీల్లో చింతలపూడిలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారం ధారయ్య, పిట్టా ప్రసాద్, బాడిస రాము, వీరయ్య, కరటం వెంకటేశ్వరరావు, బంధం నాగేశ్వరరావు, సోడే ప్రసాద్, బుడిపిటి జాన్ బాబు ,కాక ముత్యాలరావు, తాటి దుర్గారావు, విజయ్, పాపారావు ,చంద్రావు, చిన్నమ్మి, వెంకమ్మ తదితరులంతా ఉన్నారు

## ఫ్యాషన్ హబ్ మెన్స్ వేర్ షోరూమ్ ప్రారంభించిన సీఐ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో కాలేజీ రోడ్డు నందు ఫ్యాషన్ హబ్ మెన్స్ వేర్ షో రూమ్ ని ప్రారంభించిన మార్కాపురం సీఐ సుబ్బారావు హాజరైన పట్టణ ఎస్సై సైదుబాబు, రూరల్ ఎస్సై అంకమ్మరావు మరియు మార్కాపురం బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ పి వి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

## బాధిత మహిళలకు వన్ స్టాప్ సెంటర్ ద్వారా మెరుగైన సహాయం అందించాలి

**బాల్య వివాహాలు నివారించాలి..9వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతీ విద్యార్థినీ 10వ తరగతిలో జాయిన్ అవ్వాలి**

**బాధిత మహిళలు సహాయం కోసం టోల్ ఫ్రీ 112 నెంబర్ కి గాని, 9550351100, 9491195221 కి ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా తెలియజేయవచ్చు**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



బాధిత మహిళల సహాయం కోసం ఏర్పాటుచేసిన వన్ స్టాప్ సెంటర్ కు సహాయం కోసం వచ్చిన మహిళలకు మెరుగైన సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలు, బాలలకు అందుతున్న సహాయ కార్యక్రమాలపై కలెక్టర్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, తదితర బాధిత మహిళలకు ఆశ్రయం కల్పించి, వారి సమస్య పరిష్కారం అయ్యేంత వరకు సహాయం అందించడం వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాధ్యత అన్నారు. బాధిత మహిళలు, పిల్లలకు వారి సమస్యలను గుర్తించి, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, అవసరమైతే ఎఫ్.ఐ. ఆర్., నమోదు చేసి వారికి సత్వర న్యాయం అందించే దిశగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది కృషి చేయాలన్నారు. గృహ హింస, అత్యాచారాలు, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు సమస్య బాధితులు టోల్ ఫ్రీ 112 నెంబర్ కి గాని, 9550351100, 9491195221 నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని, బాధితులకు ఉపయోగపడేలా ఈ ఫోన్ నంబర్లను అన్ని ప్రధాన కూడళ్లలో ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, 9వ తరగతి ఉత్తీర్ణులైన ప్రతీ విద్యార్థినీ 10వ తరగతిలో చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా మహిళలు కుటుంబ తగాదాలతో ఇంటినుండి బయటకు వచ్చిన మహిళలు, ఇంటి సమస్యల కారణంగా పారిపోయి వచ్చిన బాలలకు కౌన్సలింగ్ ఇచ్చి వారి ఇంటికి పంపాలన్నారు. ఎటువంటి ఆధారం లేని మహిళలు, పిల్లలకు పునరావాస గృహాలకు తరలించాలన్నారు. బాధిత మహిళలు వారి కాళ్లపై వారు నిలబడేవిధంగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.సమావేశంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఐసిడిఎస్ పిడి శారద, డి ఆర్ డి ఏ పీడీ విజయరాజు, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సిహెచ్. నిర్మల, ఎల్డిఎం నీలాద్రి, ప్రభృతులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు దోపిడీకి తెరలేపాయి : ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల దందా

- యూనిఫాం, బెల్టుల పేరుతోనూ దోపిడీ
- తమ పాఠశాలలోనే కొనాలంటూ నిబంధన

ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు దోపిడీకి తెర లేపాయి. ఆయా పాఠశాలలకు లైసెన్సులు ఉండవు. ప్రభుత్వం నిర్దేశించిన వసతులు ఉండవు. అయినా దోపిడీ మాత్రం ఆగదు. ప్రైవేటు విద్యాసంస్థలకు మూడు పూలు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. ప్రభుత్వం తమ కన్ను సైగల లో ఉంది. వారితో ప్రారంభోత్సవాలు వీరితో ప్రారంభోత్సవాలు ఎవరు అడిగే ధైర్యం చేస్తారు. మా పాఠశాలలపై కన్ని ఎత్తి చూసి ధైర్యం చేసే వారు ఉన్నారా అంటూ ధీమ వ్యక్తం చేస్తున్నారు. క్రింది నుండి పై వరకు మేనేజ్ చేయగల ధైర్యం ఉంది. దాంతో నిబంధనలను తుంగలోకి తొక్కి యదచేదిగా దోపిడీకి తెర లేపుతున్నారు. కనీస వసతులు లేకపోయినా, హైటెక్ సిటీని మరిపించే విధంగా యాడ్స్ ఉంటున్నాయి. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తలి దండ్రుల ఒకే ఒక్క ఆశ... కొన్ని కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లి దండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, షూస్, టీ షర్ట్స్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లోని పాఠ్యాం శాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందే నంటూ ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు హుకుం జారీ చేస్తున్నాయి, దీంతో తప్పక అడిగిన డబ్బులు చెల్లించి ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని కొనుగోలు చేస్తున్నారు. మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. ఇలా అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై ఎస్ఎఫ్ఐ ప్రశ్నించినప్పుడు మాత్రమే నామమాత్రంగా అధికారులు వెళ్లి చర్యలు తీసుకుంటు న్నారు. అంతేతప్ప దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం కనబడడం లేదు. ఇంత జరుగుతున్న ఆయా సబ్జెక్టు లలో నిష్ణాత్తులు ఉన్నారు అంటే ఆశ్చర్యపోవా ల్సిందే. కనీస అర్హత లేని వారు కూడా ఉపాధ్యా యులుగా కొన సాగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు....ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రయివేటు స్కూళ్ళలో జరుగుతున్న పుస్తకాల దందా అరికట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## యోగాభ్యాసంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయడమే లక్ష్యం : కలెక్టర్ వెట్రి సెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఆరోగ్యానికి మేలుచేసే యోగాభ్యాసంలో ప్రతిఒక్కర్నీ భాగస్వాముల్ని చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాలు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకూ లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇదేక్రమంలో ఇటు ఏలూరు జిల్లాలో కూడా గ్రామాల నుండి మండలాల వరకు, మండలాల నుండి జిల్లాస్థాయి వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తూ వస్తున్నారు. తాజాగా శుక్రవారం ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాలలో థీమ్ యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వారు యోగాసనాలు వేశారు. వేదికపై యోగా మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలు వేస్తూ, అందరితో యోగాసనాలు వేయించారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన యోగా ముద్రాకృతులు విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిలో భాగమైన యోగాను ప్రపంచ దేశాలు ఆచరిస్తున్నాయని తెలిపారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రధాని మోదీ యోగాను ప్రపంచ దేశాలకు పరిచేయం చేశారని, అటువంటి యోగాను రాష్ట్రంలో ఇంటింటికీ చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఇదెంతో ప్రతిష్టాత్మక కార్యక్రమం అని, మరోసారి యోగాతో రాష్ట్రాలన్నీ ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేశారని ఆయన స్పష్టం చేశారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ యోగాపట్ల అందరూ అవగాహన పెంచుకునీ, యోగాసనాలు వేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపర్చుకోవచ్చునన్నారు. విశాఖపట్నంలో ఈనెల 21న నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ జెసి పి. ధాత్రిరెడ్డి, ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు, దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు మామిళ్లపల్లి పార్థసారథి, గారపాటి రామసీత, కో–ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం...

### ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు బసవరాజు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి, తదితర డిమాండ్ల సాధన కోసం ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి ఉదృతం చేస్తామని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు రవ్వ బసవరాజు తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 30వ రోజుకి చేరాయి. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపిన బసవరాజు మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సీ ఏర్పాటు చేస్తానని చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని అన్నారు. ఆదివాసీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం గ్రామ స్థాయి నుండి గిరిజనులను చైతన్య పరచి, ఉద్యమం ఉదృతం చేస్తామని పేర్కొన్నారు. 30వ రోజు దీక్షలలో పాల్గొన్న పోడియం కొవ్వాడయ్య, కనితి వెంకటస్వామి, సోదం ముక్కయ్య, ఇప్పలపాడు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్న లోకేష్

### - సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

ప్రజాభూమి,రాజమహేంద్రవరం :



ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే విధంగా విద్యావవ్యస్థలో సమూల మార్పులకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు (వాసు) చెప్పారు. సిటిలో అప్ గ్రేడ్ అయిన అన్నపూర్ణమ్మపేట సీనియర్ నేషనల్ బేసిక్ స్కూల్, వి ఎల్ పురం శ్యామలాంబ మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్, మోరంపూడి స్పెషల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్ ను శుక్రవారం ఉదయం ఆయన పంపిణీ చేసారు. ఆయా పాఠశాలల్లో అప్ గ్రేడ్ చేసిన తరగతి గదులను ప్రారంభించి ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రయివేటు పాఠశాలల్లో సీట్లకు సిఫార్సు లేఖల కోసం తల్లిదండ్రులు వస్తూ ఉంటారని గుర్తుచేసారు. అయితే వచ్చే రెండు మూడేళ్ళలో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీటు కోసం సిఫార్సు చేయమని తమ దగ్గరకు లేఖల కోసం వచ్చేలా విద్యావ్యవస్థలో మార్పులు రాబోతున్నాయని అన్నారు. ఆ దిశగా మంత్రి లోకేష్ మార్పులు తెస్తున్నారని ఆయన అన్నారు పాఠశాల స్థాయిలోనే మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తే, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం ఉంటేనే బాగా చదువుతారని భావించి జూనియర్ కాలేజీల్లో కూడా మధ్యాహ్నం భోజన పథకం మంత్రి లోకేష్ ప్రవేశపెట్టినట్లు ఆయన చెప్పారు. గతంలో జగనన్న గోరుముద్ద వంటి పేర్లతో పథకాలు పెడితే, కూటమి ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతొ మధ్యాహ్నం భోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే వాసు హర్షధ్వానాల మధ్య చెప్పారు. డొక్కా సీతమ్మ ఓపిక ఉన్నంతకాలం ఎవరు ఆకలితో వచ్చిన లేదనకుండా కాదనకుండా కడుపునిండా భోజనం పెట్టి పంపించిన డొక్కా సీతమ్మ దాతృత్వాన్ని గుర్తించి ఆనాటి బ్రిటిషు ప్రభుత్వం ప్రశంసించిందని అటువంటి మహనీయురాలి గురించి విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈ పేరు పెట్టినట్లు ఆయన చెబుతూ ఇదీ కూటమి ప్రభుత్వ విశాలమైన ఆలోచనకు నిదర్శనమన్నారు

ప్రజాభూమి
కాకినాడ

# మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ సభ్యులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో ఆరోగ్యమే మహా భాగ్యం, యోగా చేద్దాం ఆరోగ్యంగా ఉందాము అనే ఉద్దేశంతో యోగాంధ్రా కార్యక్రమంలో భాగంగా మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు ఉప్పాడ సముద్రం వద్దున బీచ్ లో యోగ ఆసనాలు వేసి ప్రజలు అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్రా కార్యక్రమం ప్రజలకు ఆరోగ్య పరంగా చాలా ఉపయోగం ఎందుకు అంటే అంతర్జాతీయ దినోత్సవం అని ఒకరోజు యోగా చేసి మానేయడం కాదు ప్రతీ రోజు చేసేలా ప్రజలను ఉత్తేజ పరచాలని ఉద్దేశంతో ప్రభుత్వం సుమారు నెల రోజులు యోగాంధ్రా పేరుతో ఈ కార్యక్రమం చేయటం అభినందించే విషయం అందుకే అందులో భాగంగా ఈరోజు ఉప్పాడ బీచ్ లో యోగాసనాలు వేయటం జరిగింది, యోగా మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలి మనం ప్రతీ రోజు క్రమం తప్పకుండా యుగ చేయటం వలన మన ఆరోగ్యంతో పాటు మన కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు కొండేపూడి శంకరరావు, కార్యదర్శి అల్లవరపు నగేష్, సభ్యులు ప్రసాద్, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, రాయుడు శ్రీను బాబు, నారాయణ రెడ్డి, కాగిత నాగేశ్వరావు, రావు శ్రీ, గరగ వీరబాబు, సింహాద్రి, పైడా శ్రీనివాసరావు తోట ప్రసాద్ నాలం స్వామి వరద సత్తిబాబు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు విద్యా మిత్ర పథకం కింద యూనిఫామ్ నోట్ బుక్స్ అందించిన స్కూల్ విద్యా కమిటీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ హై స్కూల్ లో విద్యార్థులకు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం క్రింద విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ను పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ లక్ష్మణరావు , వైస్ చైర్మన్ శ్రీమతి భవానీ, విద్యార్థుల సంఘం తరపున కొండేపూడి శంకర రావు, పదో వార్డు కౌన్సిలర్స్ అల్లవరంనగేష్, 15వ వార్డు కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు మాట్లాడుతూ స్కూల్ కి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని అందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శంకర్రావు మాట్లాడుతూ ఉచిత పుస్తకాలు అందజేయడం ద్వారా విద్యను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు హెచ్ఎం రామకృష్ణ మాట్లాడుతూ. మంచి మన్నిక గల యూనిఫాం లను బ్యాగ్ లను పంపిణీ చేశారని వక్తలు ప్రశంసించారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు 15000 రూపాయలు చొప్పున వారి తల్లిదండ్రుల ఖాతాల్లో పడుతోందని ప్రశంసించారు. విద్యార్థులకు పుస్తకాల బరువు సెమిస్టర్ విధానం వల్ల బాగా తగ్గిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వి. ఎ వి రామకృష్ణ వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు సహకారం అందించారు.

# చొప్పెల్ల కాలువకు నీరు విడుదల చేసిన చైర్మన్ గోపాలస్వామి

ప్రజా భూమి ఆలమూరు



ఆలమూరు మండలం చొప్పెల్ల కాలువకు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి శుక్రవారం పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఈ కాలువ ద్వారా చొప్పెల్ల, నర్సిపూడి, మోదుకూరు,గుమ్మిలేరు, మండపేట గొల్లపుంత ప్రాంతాలలో 3,400 ఎకరాలు సాగు అవుతుంది. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ ఈ కాలవపై సాగినీటి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు ప్రకారం పంట పొలాలకు నీటిని అవసరమైనంత మేర వాడుకోవడం శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గనిరాజు, చొప్పెల్ల నీటి సంఘం ఉపాధ్యక్షుడు పాలచర్ల సత్యనారాయణ, నీటిపారుదల శాఖ ఏఇ కృష్ణ త్రిమూర్తులు, లాకు సూపర్డెంట్ శేఖర్, సిబ్బంది శ్రీనివాస్, సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర యువత అధ్యక్షులుగా సైతిన నాగేశ్వరరావు నియామకం

ప్రజా భూమి జగ్గంపేట



భారతీయ కాపు సేవా సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత అధ్యక్షులుగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన సైతిన నాగేశ్వరరావును భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా)శుక్రవారం నియమించి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి, కాపుల ఐక్యత కొరకు భారతీయ కాపు సేవా సమితి అండగా నిలుస్తుందని తెలిపారు. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో భారతీయ కాపు సేవా సమితి లోని అనుబంధ కమిటీల నియామకాలు చేపడుతున్నట్లు తెలియజేసారు. అనంతరం భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు సైతిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ముందుగా భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో భారతీయ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో అనుబంధ కమిటీలను పూర్తి చేస్తామని ఇప్పటికే 6000 మంది సభ్యులు ఉన్నారని భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు సైతిన నాగేశ్వరరావు తెలియజేసారు.

# కాట్రావులపల్లి గ్రామం లో జనసేన క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామం లో స్థానిక ఉమర్ అలీషా మందిరం లో కాట్రావులపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో లో జనసేన క్రియశీలక సభ్యులకు సభ్యత్వం కిట్లను పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యి క్రియశీలక సభ్యులకు కిట్లను అందించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి 610 సభ్యత్వలు చేసిన జనసేన కార్యకర్తలను తుమ్మలపల్లి రమేష్ అభిందించారు. అనంతరం కాట్రావులపల్లి గ్రామం జనసేన అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్సు ఇవ్వడం అనేది దేశం లో ఏ రాజకీయ పార్టీ చేయలేదు అని, పవన్ కళ్యాణ్ గారు తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ఆదుకునేందుకు ఈ చక్కటి ఇన్సూరెన్సు కార్యక్రమం చేస్తున్నారు అని, ఈ సందర్భంగా గా జనసైనికుల తరుపున పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అన్నారు..ఈ కార్యక్రమం లో కాట్రావులపల్లి అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, గవర సుధాకర్, అడబాల వీరబాబు, దాడి మణికంఠ, తోటా సంతోష్, నార్లా దినేష్, గోలాగాని లోవా రాజు, తోటా వెంకన్న, సుంకర తారక్, మునస దుర్గారావు, అడాపా మహేష్, మాదారపు వీరబాబు, మెడిబోయిన గంగాధర్, గోన శివ, కురుమల్ల నాగేశ్వరావు ఇతర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా మహా అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేరు నది ఒడ్డుపై వేంచేసి ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి అనుబంధ ఆలయం అయినా సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో గత వారం రోజుల నుండి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి పుష్ప యాగంతో ఈ మహోత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా అన్నవరం స్వామి వారి ఆలయ ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో స్వామివారు కలలోకి వచ్చి మీ కళ్యాణానికి విందు భోజనాలు ఏర్పాటు చేస్తారు, మరి నా కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టండి అని చెప్పడంతో ఇదే విషయాన్ని అన్నవరం దేవస్థానం అధికారులకు తెలియజేయడంతో వారు ఏలేశ్వరం సత్యదేవుని ఆలయంలో కళ్యాణం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారని తెలిపారు. దీంతో ఆహార పదార్థాలు అన్నవరం దేవస్థానం వారి వద్ద నుండి ప్రతి సంవత్సరం ఏలేశ్వరం దేవాలయం తీసుకువచ్చి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆలయ చైర్మన్ ఐ.వి రోహిత్, ఈవో ఈ సుబ్బారావు ఆదేశాలతో ఏలేశ్వరం దేవాలయం కళ్యాణ ఉత్సవాలతో పాటు సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్నవరం దేవస్థానం ఆలయ ఇన్స్పెక్టర్ గణపతి, కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మూదీ నారాయణస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు పొన్నూరు సత్యనారాయణ, పొన్నూరు బుజ్జి, ఏలేశ్వరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్, విశ్వహిందూ పరిషత్ మహిళా సభ్యులు భక్తులకు సహాయ సహకారాలు అందించారు.

# విమానయ శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలి

## ఆర్ పి ఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ డిమాండ్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



మహిళల కొరకు హిందూ కోడ్ బిల్ పార్లమెంటులో ప్రవేశ పెట్టలేదని ఆనాడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు తన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేసినారు. ఈరోజు మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు హత్యలు పెరిగిపోతుంటే ఏ మంత్రి పదవులు త్యాగం చేయడం మానేసి పదవులను కాపాడుకుంటున్నారు వాటిని పట్టించుకోవడం లేదు. బోయింగ్ విమానంలో 242 మంది మరణిస్తే విమానాయ శాఖ మంత్రి ఇప్పటికీ రాజీనామా చేయలేదు విమానాయ శాఖ మంత్రి బాధ్యతలు తీసుకున్నాక భారతదేశంలో అత్యంత ప్రమాదకరమైన సంఘటన మంత్రిపదవులు తీసుకుని జలసాలు చేయడం కాదు ఆ సంస్థ ఏ విధంగా నడుస్తున్నది నిత్యం ప్రయాణికులు ప్రయాణించే విమానాలు కండిషన్లు పనితీరు ఏ విధంగా ఉంటుందో ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటే ఇంత పెద్ద ప్రమాదం జరిగేది కాదు ఈ ప్రమాదానికి పూర్తి నైతిక బాధ్యత వహించి విమానయ శాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని ఆర్.పి.ఐ సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# విమాన ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)

## ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ భాజపా నాయకులు మాజీ సీఎం విజయ్ రూపాని అంజలి ఘటించారు.

ప్రజా భూమి జగ్గంపేట



అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదంపై రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ గుజరాత్ అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం పక్కనే ఉన్న మెడికల్ విద్యార్థుల హాస్టల్ పై కూలిపోయిందిఅని ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. మొత్తం 290 మంది ఈ దుర్ఘటనలో మరణించారు. భారతదేశంలోనే అతిపెద్ద విమాన ప్రమాదంగా అభివర్ణించిన కొండబాబు క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ సీఎం విజయ్ రూపానికి ఎంతో భవిష్యత్తు ఉన్న మెడికల్ విద్యార్థులకు అంజలి ఘటించారు..మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రతీ కుటుంబం నుండి మహిళ లు పారిశ్రామికవేత్తలు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం




ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామి కవేత్తగా ఎదగాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చేలా యువత మహిళలను ప్రోత్సహిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు . శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి 15వ సమావేశం జరిగింది. ఈ సమావే శంలో అజెండా అంశాలు, పెండింగ్ దరఖాస్తుల పు రోగతి, క్లస్టర్ల అభివృద్ధి బిజినెస్ ప్రోత్సాహకాలు ఈజీ ఆఫ్ డూయింగ్ , పీఎం విశ్వకర్మ యోజన నూతన ప్రతిపాదనలు భూముల లభ్యత 14వ సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సా హిక పారిశ్రామికవేత్తల ప్రతిపాదనలకు అనుమ తులను, రాయితీలను సింగిల్ విండో పద్ధతిలో 209 ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చామ న్నారు. పీఎం విశ్వకర్మ ద్వారా 4500 మందికి శిక్షణ ఇవ్వడంతోపాటు 687 మందికియూనిట్లు బ్యాంకర్ల సహకారంతో గ్రౌండింగ్ చేసినట్లు తెలిపారు. కమిటీ ఆమోదంతో 21 క్లైములకు సంబంధించిన 17 యూనిట్లకు కోటి 78 లక్షల 47 వేల 415 రూపాయలు చేశామ న్నారు. పరిశ్రమలకు సంబంధించి మనమిత్ర యాప్ లో 13 సర్వీసులు ఉన్నాయని ఇస్ ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాప్ ను జిల్లాలో 1038 మంది వినియోగించుకుం టున్నారన్నారు. సముద్రపు నాచు పైలెట్ ప్రాజెక్టుకై నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ సహకారం కోరడం జరిగిందని నాబార్డ్ కు ఫండింగ్ ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశిం చారు. జిల్లాలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు కొరకు ఎస్టి ఎస్సి లబ్ధిదారులను కేటగిరీలు వారిగా విభజించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు ఎస్సీ ఎస్టీలకు మూడు కిలోవాట్ల వరకు సోలార్ ప్యానల్ యూనిట్లు ఉచితంగా ఏర్పాటు చేయాలన్నారు. కోకో పర్మెంటేషన్ యూనిట్ ఏర్పాటు కు ప్రతిపాదించి న సమగ్ర నివేదిక అంశా లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన తిలకించారు. ఏడాదికి 370 మెట్రిక్ టన్నులు కోకో ప్రాసెసింగ్ చేసే యూనిట్ మిషనరీ ఏర్పాటుకు జిల్లాలో సొసైటీనీ రైతు ఉత్పత్తి దారుల సంఘాలతో ఏర్పాటు చేసి నాబార్డ్ సహకారంతో యూనిట్ నెలకొల్పేందుకు చర్యలు గైకొనడం జరుగుతుంద న్నారు. ఈ యొక్క ప్రతిపాదనల సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలకు డిపిఆర్ ను నివేదించాల ని ఆదేశించారు పరిశ్ర మల ఏర్పాట్లలో మౌలిక వసతులకు సంబంధించి ఆయా డిపార్ట్మెంట్ల వద్దకు వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం వసతులు కల్పించాల న్నారు. అదేవిధంగా ఎంఎస్ఎంఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు విషయంలో స్థల విలువ జోడింపు పెంపు ఆధారం గా సమన్వయ శాఖల అధికారులు ప్రతిపాదన లు సిద్ధం చేయాలని తెలియ చేశారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతి సాధిం చడం లో ఆశావహ దృక్ప థం కలిగిన ప్రతిపాదన లు రూపకల్పన చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఎమ్ ఎస్ ఎమ్ ఈ పార్క్ మౌలిక సదుపా యాల అభివృద్ధికి సంబంధించి పనులను ఏపిఐఐసి ద్వారా చేపట్ట డం జరుగుతుందని, అందుకు అనుగుణంగా యూనిట్స్ కార్యకలాపా లు చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పర్యా వరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ప్రతిపాదన సఫలీకృతం అయ్యే విధంగా సూచనలతో ఆయా పరిశ్రమల ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. విజన్‌ఏ 2047 కు అనుగుణంగా లక్ష్యం సాధించే దిశగా పురోగతి సాధించాల్సి ఉంటుంద న్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, సేల్ టాక్స్, తదితర రాయి తీల క్రింద ఉత్పాదక సేవా రంగాలను ప్రోత్సహించా లన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్ , ఏపీఐఐసి జోనల్ అధికారి రమణా రెడ్డి జిల్లా ఉద్యాన అధికారి బి.వి.రమణ, పశుసంవ ర్ధక అధికారి వెంకట్రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు తదితరు లు పాల్గొన్నారు

# నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్న పేదలకు అడ్డ కొండ భూములను కేటాయించాలి

## - ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు.

ప్రజాభూమి జగ్గంపేట



అడ్డ కొండ భూముల కోసం గత నాలుగు దశాబ్దాలుగా అనేక త్యాగాలతో పోరాడుతున్న మల్లిసాల, కే గోపాలపురం పేదలకు ఆ భూములు కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేస్తారు. శుక్రవారం మల్లీ సాల గ్రామం అడ్డ కొండ భూములలో రైతు కూలీలతో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హాజరై మాట్లాడారు. ఆ భూములపై సమావేశం చర్చించి కొన్ని నిర్ణయాలని తీర్మానించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా మల్లిసాల, కే గోపాలపురం గ్రామానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మరియు ఇతర



పేదలు అడ్డకొండ భూములపై అనేక వ్యాయా ప్రయాసలతో, పోరాడుతున్నారన్నారు. అనేక నిర్బంధాలు, కేసులు, జైలు జీవితాలు ఎదుర్కొని ఏలేటి ఫ్యామిలీ నుండి ఈ భూమిని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వెలికి తీసి ఏలేటి ఫ్యామిలీ అమ్ముకోకుండా ప్రజలు పరిరక్షించారని అన్నారు. గరిమల సీ.సీ.ఎల్.ఏ కోర్టు ఏలేటి ఫ్యామిలీకి వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు నేపథ్యంలో అడ్డ కొండ భూములను నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్న దళిత, గిరిజన, ఇతర పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డ కొండ భూములను పేదలకు పంచేవరకు రైతు కూలీ సంఘం పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరు రాజబాబు, ఏఐఎఫ్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పిడిఎస్యు( వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితే సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి కన్వీనర్ డొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, దేశెట్టి సురేష్, జాను, అబ్బులు, వేమగిరి వెంకటేశ్వరరావు, ఆకుమర్తి పెద్ద, పందిరి నాగార్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారి జె వేణుగోపాల్

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం డివిజన్ స్థాయి అధికారిగా జె వేణుగోపాల్శుక్రవారం డిఎల్డిఓ గా పదవి బాధ్య తలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ను మర్యా దపూర్వకంగా కలిసి బొకే ను అందించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావం జవాబు దారి తనంతో వ్యవహరిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా డివిజన్ అభివృ ద్ధిలో కీలక భూమిక పోషించాలని వేణుగోపాల్ కు సూచించారు.

## వందనం పేరుతో అందలం ఎక్కి తల్లులకు ఎగనామం

### పిసిసి సభ్యుడు కృష్ణంరాజు

ప్రజాభూమి అమలాపురం



ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పధకాలంటు వాగ్ధానాలు చేసి అవి అమలు జరపకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని పిసిసి సభ్యుడు రుద్ర రాజు గోపాలకృష్ణంరాజు ఆరోపించారు . శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూరాష్ట్రంలో విద్యార్థిని విద్యార్థులకు, తల్లికి వందనం పేరుతో నిధులు 13 వేల రూపాయలు మాత్రమే జమ చేయడం పట్ల ఆయన అభ్యంతరం తెలియజేశారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఒకే ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా వారికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయల చొప్పున తల్లుల అకౌంట్లో జమ చేస్తామని ప్రకటించి అధికారం చేపట్టి ఇప్పుడు విద్యార్థుల తల్లులను ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. పాఠశాలల అభివృద్ధి నిమిత్తం 2 వేల రూపాయలు మినహాయించడం పద్ధతి కాదని ఆయన అన్నారు. పాఠశాలల అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ఉంటే ప్రభుత్వ నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలి తప్ప తల్లులకు ఇచ్చిన వాగ్ధానాన్ని అమలు చేయకుండా2 వేల రూపాయలు తగ్గించటం విద్యార్థినీ విద్యార్థులమనోభావాలు దెబ్బతీసినట్లుగా ఉందని గోపాలకృష్ణరాజు విమర్శించారు. విద్యార్థినీ, విద్యార్థులు బాగా చదువుకుని అభివృద్ధిలోకి వెళ్ళాలి అని ప్రభుత్వం అనుకుంటే మిగిలిన రూ.2 వేలు కూడా వెంటనే తల్లుల అకౌంట్ కి జమ చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

## సివిల్ అవియేషన్ యునివర్సిటీ విశాఖ లో స్థాపించాలి

ప్రజాభూమి అమలాపురం



విశాఖపట్నంలో సివిల్ అవియేషన్ యూనివర్సిటీ స్థాపించాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు డిమాండ్ చేసారు. శుక్రవారం విలేకరులు తో మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో సివిల్ అవియేషన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు గతంలో వచ్చిన వార్తలు మేరకు వెంటనే అనకాపల్లి ప్రాంతంలో సేకరించిన భూములలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. 10 సంవత్సరాల క్రితం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రో ఎనర్జీ యూనివర్సిటీ అనకాపల్లి ఎంగిలి గ్రామంలో 200 ఎకరాల స్థలంలో ఏర్పాటుకు ప్రయత్నంలు ప్రారంభించి నేడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి తరలిపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. గత 49 సంవత్సరాల నుండి కేజి బేసిన్ పరిధిలో ఓఎన్జిసి. గేయల్. రిలయన్స్ వంటి చమురు సంస్థలు వేలాది కోట్ల రూపాయలు వనరులు తరలించుకు పోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు. స్థానిక ప్రజలకు రాయల్టీ ఇంతవరకు సరిగ్గా కట్టడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు గౌరవ న్యాయమూర్తులు చంద్ర చూడ్ తో సహా తొమ్మిది మంది న్యాయమూర్తులు సహజ నిక్షేపాలపై రాష్ట్రాలకు రాయల్టీ అందజేయాలని చెప్పడం కూడా జరిగిందని అన్నారు. మద్రాస్ రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసును అంబేద్కర్ కోనసీమ జిల్లా కు తరలించాలని ఆయన డిమాండ్ చేసారు. అమలాపురం ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ధీరుభాయ్ అంబానీ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మెడికల్ కాలేజీ ను ఏర్పాటు చేసి. వారి ట్రస్ట్ ద్వారా ఉచిత మందులు ప్రజలకు అందివ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు మట్టపర్తి నాగేంద్ర. బాబి గాబ్రియల్ తదితరులు ఉన్నారు.

## జాతీయ జల పురస్కారానికి పనుల పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నీటి నిర్వహణలో నగరపాలక సంస్థ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నట్లు కేంద్ర బృంద సభ్యులు సుమన్, లక్ష్మీ నారాయణ తెలిపారు. నగరంలోని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, కంబాల చెరువు, ఇంకుడు గుంతలను గురువారం బృంద సభ్యులు పరిశీలించారు. నగరపాలక సంస్థ పరిధిలో నీటి నిర్వహణ పనులను ఆరవ జాతీయ జల పురస్కారానికి ఎంపిక చేయడానికి పరిశీలిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు వెల్లడించారు. జల కాలుష్య నివారణ, నీటిని పొదుపు చేయడం, పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరించడం తదితర అంశాలకు ఇందులో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపు కోసం నగరపాలక సంస్థ చేపడుతున్న పనులు అభినందనీయమన్నారు. ఈ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత కేంద్రానికి నివేదిక పంపనున్నట్లు చెప్పారు. అలాగే అవార్డు కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలియజేశారు. వీరితో పాటు ఏఈలు వెంకటేష్, శ్రీధర్, నగరపాలక సంస్థ సిబ్బంది ఉన్నారు.

## ఆర్టిసి కాంప్లెక్స్ లో ఆర్డీవో అఖిల అకస్మిక తనిఖీ




ప్రజాభూమి,రామచంద్రపురం.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశాలు మేరకు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల రామచంద్రపురం ఏపీఎస్ ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ నందు ఆకస్మిక తనిఖీ, నిర్వహించారు . ఈ మేరకు శుక్రవారం ఆమె ఈసంధర్బంగా బస్సు డిపో నందు ప్రయాణికులకు కల్పిస్తున్నటువంటి సేవలు,సౌకర్యాలు,డిపో నందు శుభ్రత, క్యాంటీన్లో అమ్మే తినుబండారాలు వాటి యొక్క ధరలు వంటి తదితరు విషయాలు తెలసుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే కాంప్లెక్స్ పరిధిలో గల టాయిలెట్స్ , టూ- వీలర్ పార్కింగ్ ధరలు పై ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఈతనిఖీల్లో పాల్గొన్నారు

## నాయీబ్రాహ్మణులకు పెరిగిన కనీస వేతన చెక్కుల అందజేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట



కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వారి కనీస వేతనాన్ని రూ.20వేల నుంచి రూ.25వేలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచింది. వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులకు శుక్రవారం ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పెరిగిన వేతన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు,ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం పాల్గొన్నారు.

## కోకో రైతులు నుంచి ప్రతి గింజ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం

### వినతుల స్వీకరణ కోసం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



వాస్తవ రైతుల నుంచే కోకో గింజల సేకరణ కోసం తహసిల్దార్, ఉద్యానవన అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా కోకో రైతుల నుంచి వినతులు స్వీకరించడం కోసం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాలో కోకో పండించే రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కోకో రైతులకు లావాదేవీలు నిర్వహించే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా, సమస్య ఉన్నా వాటిని పరిష్కరించే దిశలో కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక సెల్ సోమవారం నుంచి అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పని దినాలలో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు వినతులు స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. ఫిర్యాదుల స్వీకరణ నమోదు కోసం ఆఫీసు పని వేళల్లో అందుబాటులో కంట్రోల్ రూమ్ 7995367797 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ఆధ్వర్యంలో పర్యవేక్షణా చేయనున్నట్లు తెలిపారు. వాస్తవ సాగు దారుల నుంచి కోకో దిగుబడులను ఈ నెలాఖరు లోపు పూర్తిగా సేకరించనున్నట్లు తెలిపారు. కిలో రూ.500 చొప్పున రైతుకు ధర చెల్లిస్తే, ప్రభుత్వం రూ.50 చొప్పున కంపెనీలకు రీయింబర్స్మెంట్ చేస్తుందని పేర్కొన్నారు. మిగిలిన సరుకును ఈ 30వ తేదీలోగా సేకరించాలని అధికారులకి లక్ష్యం నిర్ధేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: యోగాంధ్ర ప్రోగ్రాంలో వీసీ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



యోగాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ, శ్రీ రాపర్తి రామా ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ సంయుక్తంగా కానవరంలో పౌష్టికాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూజి పటాలియా బియ్యంతో అన్నం, కొర్రల పాయసం, అరికెల పులిహోర, పులగం, గుత్తి వంకాయ కూర, మునగాకు కొబ్బరికాయ కూర, సామల పెరుగన్నం మరియు వివిధ రకాల పండ్లుతో చక్కని సాత్వికాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ హాజరై పౌష్టికాహార వంటలను పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా సాత్విక్ ఆహార్ కార్యక్రమాన్ని ఎంతో చక్కగా కానవరంలోని రాపర్తి రామాయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కేంద్రంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల శాకాహారంలోని పౌష్టిక వంటలను తయారు చేసి వాటి ప్రయోజనాలను తెలియజేశారని చెప్పారు. అందరూ యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని అలాగే మంచి ఆహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. పౌష్టిక ఆహారంతోని సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని తెలియజేశారు. నేటి ఆధునిక కాలంలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయని అందుకే ఎక్కువమంది అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. పూర్వకాలం ఎంతో బలమైన ఆహారాన్ని తీసుకొని ఎటువంటి మందులు వేసుకోకుండా ఎంతో ఆరోగ్యంగా జీవించేవారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకుంటూ యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. మనం తీసుకునే ఆహారంలో పిండి పదార్థాలు, కొవ్వుపదార్థాలు, పీచుపదార్థము, విటమిన్లు, ఖనిజలవణాలు, నీరు అవసరమైనంత వరకు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉంటే ఆసుపత్రులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రజలందరూ చక్కని ఆహారపు అలవాట్లు కలిగి ప్రతిరోజు యోగ సాధన చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయం తరఫున కానవరం ఆశ్రమంలో చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. తొలిసారిగా ఆశ్రమానికి విచ్చేసిన విసి ప్రసన్నశ్రీ ని ఆశ్రమ నిర్వాహకులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర ట్రైన్ మార్క్ డ్రిల్ కార్యక్రమం 14వ తేదీతో పూర్తవుతుంది

### తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





తూర్పు గోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్రా ట్రైల్ మాక్ డ్రిల్ కార్యక్రమం చేపట్టడం జరిగినదని, జూన్ 14 న పూర్తి స్థాయిలో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ / నోడల్ అధికారి ఎస్. చిన్న రాముడు పేర్కొన్నారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రైల్ యోగా సాధన మాక్ డ్రిల్‌కు 1500 మందికి పైగా వైద్య ఆరోగ్య సిబ్బంది హాజరై విశేషం అని, జూన్ 14 , జూన్ 21 తేదీల్లో నిర్వహించే కార్యక్రమం లో మరింత మంది పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి మార్గదర్శకతలో వివిధ ప్రభుత్వ శాఖల, వివిధ రంగాల వారితో యోగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నట్లు జేసీ తెలిపారు. వైద్యులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎం లు,అర్బన్ మెడికల్ ఆఫీసర్లు, అర్బన్ వైద్య ఆరోగ్య సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి లు, డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది పెద్ద ఎత్తున ఈ సాధన కార్యక్రమం లో స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రేపటి కార్యక్రమానికి ఎక్కువమంది పాల్గొని మరింత విజయవంతం చేయాలని కోరారు. జూన్ 14 రెండవ శనివారం ఉదయం 6 గంటలకు ఏకేసీ కాలేజ్, హ్యాపీ స్ట్రీట్ యోగాంధ్ర మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గొల్లపాలెం మార్కెట్లో పారిశుద్ధ్యం పడకేసింది...!

**మార్కెట్ ప్రాంగణంలో తెల్ల పురుగులు వీర విహారం .**


**అధికారులు నిర్లక్ష్యానికి బెంబేలుతున్న వర్తకులు .**


**బహిరంగంగా చేప, కోడి వ్యర్థాలు వదిలోవేడంతో పురుగులు .**

**పారిశుధ్యంపై అధికారులు నిర్లక్ష్యం దేనికి సాంకేతమో.**

**పొంచివున్న ప్రజల ఆరోగ్య సమస్య.**







ప్రజాభూమి,కాజులూరు.

కాజులూరు మండలం గొల్లపాలెం మార్కెట్లో అధికారులు నిర్లక్ష్యంతో పారిశుధ్యం పడకేసింది .దీంతో స్థానికంగా చేపపొలుసు,కోడి వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ వదిలివేయడంతో తెల్ల పురుగులు పట్టి ఆ ప్రాంగణం అంతా దుర్వాసనతో రహదారి చోదకులకు ముక్కున వేలేసుకునే పరిస్థితి ఇక్కడ దాపురించింది. ఇక్కడ పారిశుధ్యంపై నిర్లక్ష్యంమే ప్రదాన కారణంగా చెప్పుకోవచ్చు ఇంత జరుగుతున్నా స్థానిక పంచాయతీ అధికారులకు పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, తెల్ల పురుగులు పుట్టుకు రావడంతో స్థానిక ప్రజలతోపాటు, వారపు సంత వ్యాపారస్తులు సైతం బెంబేలెత్తుతున్నారు. గతంలో ఇక్కడ మార్కెట్లో పారిశుద్ధ్య విషయంలో ఎప్పటికప్పుడు ఒక నిర్ణీత కాలానికి శుభ్రం చేయటం చెత్తాచెదారం లేకుండా చేయటం కొనసాగేది. ఇటీవల కాలంలో ఆ సాంప్రదాయానికి నీళ్లు వదిలి పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యంతో వ్యవహరించడం గ్రామంలో సైతం ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ శుక్రవారం రోజున వారపు సంత జరుగుతుంది. ఇక్కడ సంతకు వెల్ల, కాపవరం, హాసన్ బాద, ఆర్యవటం గొల్లపాలెం, ఉండూరు, తదితర గ్రామాల నుండి వ్యాపారస్తులు భారీ స్థాయిలో సరుకులు తెచ్చుకుని శుక్రవారం సంతలో అమ్ముకుంటారు. అలాగే ఇక్కడ శుక్రవారం సంతకి చుట్టుపక్కల పది పదిహేను గ్రామాలు నుండి వినియోగదారుల సైతం ఎంతో ఉత్సాహంగా వచ్చి కొనుక్కుని వెళుతూ ఉంటారు.వీరు ఇందుకు గాను ఆరోజు ప్రత్యేకించి రుసుము సైతం చెల్లిస్తారు. ఇది అనాధనుండి కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్న ఇక్కడ సాంప్రదాయం. అయితే శుక్రవారం సంత కారణంగా మార్కెట్ ప్రాంగణం తో పాటు రహదారుల సైతం గురువారమే శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లి సంత మార్కెట్ ని శుభ్రపరచి సుందరంగా తీర్చిదిద్దేవారు. అనంతరం శనివారం ఉదయమే మళ్లీ మార్కెట్ని యథాప్రకారం శుభ్రం చేసి గ్రామ ప్రజలతో పాటు రహదారు చోదకులకు ఏ విధమైన పారిశుద్ధ్య లోపం లేకుండా ఉంచేవారు.దీంతో శుక్రవారం మార్కెట్లో వర్తకులు తమ సరుకులు అమ్ముకునేందుకు ఏవిధమైన ఇబ్బందులు ఉండేవి కావు. అయితే ఈ సాంప్రదాయం కాలక్రమేణ కనుమరుగై పారిశుధ్యంపై ప్రభావం చూపుతుంది .ఇదిలా ఉండగా శుక్రవారం ఉదయూ యదావిధిగా వారపు సంత వేసుకొనేందుకు పలువురు వ్యాపారస్తులు యథాప్రకారం వారివారి కేటాయించిన స్థలాల్లో దుకాణాలు వేసుకునేందుకు వచ్చారు దీంతో అక్కడ తెల్ల పురుగులు గుట్టలు గుట్టలుగా వీరవిహారం చేయడం చూచి అవాక్కయ్యారు.దీంతో మార్కెట్లో ప్రస్తుతం పారిశుద్ధ్యం పరిస్థితి స్థానిక నేతలు దృష్టికి తీసుకువెళ్లారు. విషయం స్థానిక విలేకరుల దృష్టికి సైతం వెళ్లడంతో పరిస్థితి గమనించిన స్థానికులు సైతం ఇక్కడ ముమ్మాటికీ పారిశుధ్యం లోపమే కారణమని స్పష్టంగా కనిపిస్తుంది. గత్యంతరంలేని పలువురు వ్యాపారులు ప్లాస్టిక్ ట్రేలు తెచ్చుకుని అమర్చుకుని కూరగాయలు అమ్ముకున్నారు.

**హుటాహుటీన బ్లీచింగ్ చల్లారు.**

విషయం స్థానిక నేతలు ద్వారా తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి రవి వెంటనే స్పందించి పంచాయతీ కార్మికులను ఆదేశించారు. దీంతో హుటాహుటీన మార్కెట్లోకి వెళ్ళి బ్లీచింగ్ చల్లించారు. దీంతో ఇక్కడ పారిశుధ్యంపై బ్లీచింగ్ చల్లుతున్న దృశ్యాలు పోటోలు తీస్తుండగా పురుగులు పట్టిన దృశ్యాలు తీయమని అప్పటికే అక్కడకు చేరుకున్న పలువురు వ్యాపారస్తులు అడగడంతో వారితో వ్యంగ్యంగా మాట్లాడినట్లు పలువురు వ్యాపారులు ఈసంధర్బంగా పేర్కొన్నారు. అలాగే ఇక్కడ పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శి రవి ని ఆంధ్రప్రభ ప్రతినిధి ప్రశ్నించగా పారిశుద్ధ్యం విషయంలో ఇక మీదట కఠినమైన చర్యలు తీసుకుని త్వరలో సమస్యకు పరిష్కారం చూపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్ లో జాతీయ కుట్టు మిషన్ల దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :




మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్లో జాతీయ కుట్టు మిషన్ల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ టైలరింగ్ వల్ల జీవనోపాధి పొందుతున్న ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్ అన్నది చాలా ముఖ్యమైన సాధనమని ఈ జాతీయ కుట్టుమిషన్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్క టైలర్లు కుట్టు మిషన్ ను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని దాని ద్వారా మంచి జీవనోపాధిని పొందాలని ఆశించారు. టైలరింగ్ సెంటర్లో ఉన్న కాబోయే టైలర్ మహిళలందరికీ కుట్టు మిషన్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ కేకును కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ చిత్తా రోజిలీనా, ఓఎల్ఎక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆరోగ్య రాణి, ఉపాధ్యాయులు రాజారెడ్డి, డా చిత్తా అమితారెడ్డి, ఇన్స్ట్రక్టర్ పారిజాన్ ఇన్స్టిట్యూషన్ మహిళలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ చివరి తేదీ ఈ నెల 20 తేదీ వరకు

**- ఈకేవైసీ పెండింగ్ లో వున్న వారు రైతు సేవ కేంద్రంలో చేపించుకోండి**

**- వ్యవసాయ సహాయకుడు సాయికుమార్**

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



బ్రహ్మంగారి మఠం మండలం, సోమిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని 723 మంది రైతుల వివరాలు ఈ కేవైసీ పెండింగ్ జాబితా ఇవ్వడం జరిగినదని గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయికుమార్ తెలియజేశారు. కనుక అన్నదాత సుఖీభవ ఈకేవైసీ పెండింగ్ లో ఉన్న రైతులు ఈనెల 20వ తారీకు లోపల రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి ఈ కేవైసీ చేయించవలసిందిగా ఆయన రైతులకు సూచించారు. ఈకేవైసి చేపించు కుంటే రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు నేరుగా మీ అకౌంట్ లో జమ అవుతాయని తెలియ చేస్తూ, అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ చేయడానికి రైతులు తమ వెంట ఆధార్ కార్డు తీసుకురావాల్సిందిగా ఆయన తెలిపారు.

## టీడీపీ జెండాలు కాల్చివేత కేసులో నలుగురిపై కేసు నమోదు

ప్రజాభూమి, పులివెందుల



తెలుగుదేశం పార్టీ జెండాలు కాల్చివేత కేసులో నలుగురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. గురువారం పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్ లో నలుగురు టిడిపి జెండాలను పీకేసి కాల్చి వేస్తున్నట్లు కొంత మంది వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలాజీ నాయక్ అనే వ్యక్తి తో పాటు ముగ్గురు మైనర్ బాలురను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై డీఎస్పీ మురళి నాయక్ మాట్లాడుతూ మహానాడు సందర్భంగా పట్టణంలోని రింగ్రోడ్ సమీపంలో తెలుగుదేశం పార్టీ జెండాలు, తోరణాల ను మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తో పాటు మరో 18 మంది తొలగిస్తుండగా విజయ్ కుమార్ రెడ్డి అనే వ్యక్తి అడ్డు చెప్పడంతో వారు అతనిపై మారణాయుధాలతో దాడి యత్నం చేయడం జరిగిందని ఆ సంఘటనలో వరప్రసాద్ తో పాటు 18 మందిని ఎస్ నమోదు చేశామని అందులో 13 మందిని కోర్టు ముందు హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించడం కూడా జరిగిందన్నారు. రాఘవరెడ్డి, గంగిరెడ్డి, జస్వంత్ రెడ్డి, విక్రమ్, విజయ శేఖర్ రెడ్డి ల పై గాలింపు చర్యలు చేపట్టా మని త్వరలోనే వారిని అదుపులోకి తీసుకుంటా మని ఆయన తెలిపారు ఇదిలా ఉంటే గురువారం తెలుగుదేశం పార్టీ జెండాలు తీసి పారేసి కాల్చివే శారని తమకు సమాచారం అందడంతో విచారణ చేపట్టి వారిపై కేసు నమోదు చేయాలని ఎస్ఐకి చెప్పడం జరిగిందని విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## వాహనదారులు తప్పనిసరి లైసెన్సులు కలిగి ఉండాలి: సిఐ చాంద్ భాషా

ప్రజాభూమి, పులివెందుల



వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని సీఐ చాంద్ భాష అన్నారు. శుక్రవారంపార్నపల్లి రింగ్ రోడ్డులో ఆయన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహించారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ఇంటి నుండి బయటకు వచ్చేట ప్పుడు బండిలో లైసెన్సులు తప్పనిసరిగా ఉంచుకో వాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్ బాలుర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిపాల్గొన్నారు.

## సబ్ జైల్ సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరణ గంగాధర్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల సబ్ జైల్ ఇంచార్జ్ సూపరిండెంట్ గా ఎస్సై డి. గంగాధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. కడప జిల్లా కొండాపురం మండల నివాసి అయిన ఎస్సై గంగాధర్ 2018 లో ఎస్ఐగా ఎంపికై మొదట సారీ గుంటూరు జిల్లా లో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం పలు చోట్ల పని చేస్తూ కమలాపురం సబ్ జైల్ సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు. పులివెందుల సబ్ జైల్ సూపరిండెంట్ అయ్యవారు రెడ్డి బదిలీ అవ్వడంతో గంగాధర్ ను పులివెందుల సబ్ జైల్ సూపరిండెంట్ ఇంచార్జిగా శాఖా అధికారులు ఉత్తర్వులు జారి చేయడంతో ఆయన పులివెందుల సబ్ జైల్ సూపరిండెంట్ గా బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు.

## ఒంటిమిట్ట మండలం రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి.. తహసిల్దార్ కు రాష్ట్ర డైరెక్టర్ కొమరా వినతి...

ప్రజా భూమి ఒంటిమిట్ట:



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన కూడా ఒంటిమిట్ట మండలంలో పుట్టలు కుట్టలుగా పేరుకుపోయిన రెవెన్యూ సమస్యలను పరిష్కరించకపోవడంతో గ్రామాల్లో వర్గ వై మష్యాల కారణంగా అశాంతి వాతావరణం నెలకొందని సమస్యల పరిష్కారం చేస్తే శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని ఒంటిమిట్ట తాసిల్దార్ దామోదర్ రెడ్డికి రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య నేటి విజ్ఞప్తి చేస్తారు. రెండు రోజుల క్రితం ఒంటిమిట్ట తాసిల్దారుగా బాధ్యత చేపట్టిన దామోదర్ రెడ్డిని ఈరోజు మండల తెలుగుదేశం నాయకులు ఈశ్వరయ్య నల్లగొండ సుబ్బారెడ్డి కట్టా సుబ్బరాయుడు గంగ పేరూరు కృష్ణారెడ్డి రేవిళ్ల బాలమునయ్య మామిళ్ళ రామకృష్ణయ్య ఖాదర్ బాషా తదితరులు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ నర్సయ్య ఎమ్మార్వో తో మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో తాము సంపూర్ణంగా సహకరిస్తామని గతంలో సమస్యల పరిష్కారం జరక్క ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని ఆయన దృష్టికి తెచ్చారు. రాజకీయంగా వర్గ వైశ్యామ్యాలతో ఉండే ఒంటిమిట్ట మండలంలో అందరి సమస్యలను సమదృష్టితో పరిష్కరించాలని ఆయన ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేస్తారు. తన పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.

## కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సుభిక్షం - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కూటమి ప్రభుత్వ పాలనలో ఏడాది నుండి ప్రజలు సుభిక్షంగా ఉన్నారని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నందిపల్లెకు చెందిన మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి వృద్ధాశ్రమంలోని అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు పరిపాలనే ఉండాలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. చంద్రబాబుకు ప్రజల సహకారం కూడ ఉండాలని కోరారు. గతంలో అభివృద్ధి పనులు జరగాలంటే వారి స్వలాభం ఆశించి పనులు చేయడం జరిగిందని చెప్పారు. కూటమిలోని నాయకులు ప్రజల కోసం ఆలోచించిస్తున్నట్లు చెప్పారు. మంచి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. గాలేరి – నగరికి కూడ రూ. 1000 కోట్లు చంద్రబాబు ఇటివల ప్రకటించడం జరిగిందని చెప్పారు. త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పాలనకు చెందిన ఏడాది కాలంలో ప్రజలకు జరిగిన మంచి పనులను తెలియ జేసేందుకు సంబరాలు చేయాలని సిఎం ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఇందులో భాగంగానే టిడిపి నేత రామగంగిరెడ్డి వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, శివకృష్ణారెడ్డి, తక్కెల షరీఫ్, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమా కుమార్, గోగుల మల్లికార్జున, రాజా నాయక్, యాసిన్, గంగాధర్ రెడ్డి, రాహుల్ తో పాటు తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థికి నగదు అందజేత

ప్రజాభూమి, వేంపల్లె



మండలంలోని పాములూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన అమరావతి అనే విద్యార్థికి దాత శివశంకర్ రెడ్డి నగదు అందజేశారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో పాములూరు ప్రభుత్వ పాఠశాలలో చదివే అలవలపాడు గ్రామానికి చెందిన కేశవరెడ్డి కుమార్తె అమరావతి అత్యధిక మార్కులు సాధించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం పాములూరు గ్రామానికి చెందిన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి అనే దాత ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థి అమరావతికి ప్రోత్సహం కింద నగదు అందించారు. 1988 నుండి పాములూరు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు శివ శంకర్ రెడ్డి ప్రోత్సాహక బహుమతి కింద నగదును అందజేస్తున్నట్లు ప్రధానోపాధ్యారాలు సౌభాగ్య లక్ష్మి తెలిపారు. దాతల సహకారాన్ని విద్యార్థులు ఎన్నడూ మర్చిపోరాదని అన్నారు. ఇలాంటి దాతలు ఉండడం వల్లే ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఎంతో ఆసరా ఉందన్నారు. దాతృత్వం అనేది ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. అమరావతి అనే విద్యార్థిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని రాబోవు పదోతరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఉపాధ్యాయులు ఉన్నారని కాబట్టి ప్రతి విద్యార్థి ప్రతి రోజు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలని దాత శివశంకర్ రెడ్డి కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి పాఠశాలకు మంచి పేరు తేవాలని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగాధర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## కూటమి పరిపాలనలో అభివృద్దే ప్రధాన ఎజెండా: 5 కోట్లతో ఒంటిమిట్ట మండలం లో రహదారులకు మోక్షం,,,

**చెమ్మర్తికి ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్ళు,,,**

**చమర్తి ఆధ్వర్యం లో పరుగులు పెడుతున్న అభివృద్ధి,,,**

**అడుగడుగున బ్రహ్మరథం పడుతున్న ప్రజలు, తెలుగు తమ్ముళ్లు.**

ప్రజా భూమి ఒంటిమిట్ట:





రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యం లో పండుగలా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు జరుగుతు న్నాయి, శుక్రవారం ఒంటిమిట్ట మండలంలో 5 కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణ పనులను చమర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి కి టిడిపి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చమర్తి ఒంటిమిట్ట పెన్న పేరూరు, గంగ పేరూరు,తప్పేటవారిపల్లి,ధవంతరంపల్లి, ఒంటిమిట్ట మండలానికి సుమారు ఐదు కోట్లతో సిమెంట్ రహదారులకు భూమి పూజ చేయడం జరిగినది.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల అభివృద్ధి తన బాధ్యత అని,ఇక్కడి ప్రజల సమస్యలను కార్యకర్తలు గుర్తిస్తే కార్యకర్తల ప్రతి పనిని చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన తెలియజేశారు.ప్రతి గ్రామము అభివృద్ధి దిశగా నడిపే బాధ్యత తనదని,అలాగే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఈ నెల 15 వ తేదీ నుండి కార్యకర్త కష్టాలలో పాలుపంచుకునేందుకు ప్రతి కార్యకర్తకు వ్యక్తిగత సమస్యలను తీరుస్తూ అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంతో పాటు ప్రతి కార్యకర్తను అభివృద్ధి దిశగా నడిపించడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా పాలన సాగుతుందని, మరి ప్రభుత్వానికి పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలను కూడా ఎటువంటి అసంతృప్తి లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని, అందుకే ప్రతి ఒకరికి మంచి చేయాలని ఉద్దేశంతోనే మంచి కార్యక్రమాలు మొదలుపెడుతు న్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యం లో , యువనేత నారా లోకేష్ సూచనలతో కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ కష్టపడిన ప్రతి కార్యకర్త తల ఎత్తుకొని తిరిగేలా తన ప్రయత్నం మొదలవుతుందని, అందుకు ప్రతి నాయకుడు కార్యకర్త సహకరించాలని చమర్తి తెలియజేశారు. ప్రభుత్వపరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మన ధర్మమని, అలాగే పార్టీ పరంగా ప్రతి కార్యకర్తకు అండగా నిలవాల్సిన బాధ్యత తనపై ఉందని, కోట్ల రూపాయలతో ఒంటిమిట్ట తో పాటు అతి త్వరలో అన్ని మండలాలలోనూ అభివృద్ధి పరుగులు పెడుతుందని ,నిజమైన కార్యకర్తల సంక్షేమం తాను చూసుకుంటానని,ప్రజల సంక్షేమం కార్యకర్తలు తీసుకొని ప్రభుత్వానికి ,పార్టీ కి మంచి పేరు తీసుకురావాలని,మన దృష్టి భవిష్యత్తుపై ఉండాలని, మన పని మనం చేస్తే మిగిలిన పని అధిష్టానం చూసుకుంటుందని, కావున ప్రజల కోసం కార్యకర్తలు కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అందుకు వారిదిగా చమర్తి జగన్మోహన్ రాజు అనే నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా మన రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు సంవత్సర కాలంలోనే పింఛన్లు భారీగా పెంచడం గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం, తల్లికి వందనం ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ టిడిపి ప్రభుత్వంలో 15000 ప్రతి ఒక్కరికి చెల్లించడం, మరియు గ్రామాల అభివృద్ధికి త్రాగునీరు సిమెంట్ రోడ్లు మరెన్నో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మన ముఖ్యమంత్రివర్యులు ఒంటిమిట్టకు ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కావున ఒంటిమిట్ట ప్రజలు కార్యకర్తలు మనం తెలుగుదేశం పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని ఒంటిమిట్టలో తెలుగుదేశం జెండా రెపరెపలాడాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, మరియు మండల ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, ముఖ్యంగా ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## ఎయిర్ ఇండియా ఏఐ - 171 విమాన ప్రమాదం పై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దిగ్భ్రాంతి

### మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా ఏఐ- 171 విమాన ప్రమాదం పై ఎంపీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూ తిని ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు. ఈ ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాల ని ఆకాంక్షించారు. అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారన్నారు. గుజరాత్ లోని బిజె మెడికల్ కాలేజ్ భవనం పై కూలిపోవడంతో మెడికో లు కొందరు మృతి చెందినట్లు గాయాలు అయిన ట్లు తెలుస్తోంది అన్నారు. ఈ దుర్ఘటన జరగడం చాలా దురదృష్టకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని అన్నారు.

## రాజకీయాలకు తమ పిల్లల భవిష్యత్‌ను నాశనం చేయవద్దు

**కాళ్లు పట్టుకుంటాం.. మా కుమారులను వదిలేయండి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన బాలుర తల్లిదండ్రులు**

ప్రజాభూమి, పులివెందుల



రాజకీయాలకు తమ పిల్లలను భవిష్యత్తును నాశనం చేయవద్దు అని, కాళ్ల పట్టుకుంటాం తమ కుమారులను వదిలేయాలని తెలుగుదేశం పార్టీ జెండాలు కాల్చివేసిన కేసులో అరెస్ట్ అయిన మైనర్ బాలుర తల్లిదండ్రులు పోలీసులను వేడుకు న్నారు. తెలుగుదేశం పార్టీ జెండాలు కాల్చిన వేసిన కేసులో బాలాజీ నాయక్ అనే వ్యక్తి తో పాటు ముగ్గురు మైనర్ బాలురలను పోలీసులు అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేయడంతో బాలుర తల్లిదండ్రులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్కు చేరుకుని పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. దీంతో ఉద్రిక్త వాతావర ణం చోటుచేసుకుంది.ఈ విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళి నాయక్ విచారణ చేపడతామని, చట్ట ప్రకారం నడుచుకుంటామని, తప్పు ఉంటే శిక్ష తప్పదని వారు తప్పు చేయకుంటే వారిని సాయంత్రం లోపు వదిలేస్తామని ఆమె ఇవ్వడం జరిగింది.

**తమ కుమారుల భవిష్యత్తును నాశనం చేయొద్దు**

తమ కుమారులకు ఏ పాపం తెలియదని వారిపై కేసులు నమోదు చేసి వారి భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు మీడియా ముందు వాపోయారు. మా పిల్లలపై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. క్రికెట్ ఆడుతున్న పిల్లలపై మొదటగా తెలుగుదేశం జెండాలు కాల్చివేశారని ఆరోపించి తర్వాత తెలుగుదేశం నాయకులపై హత్యాయత్నం కేసు పెడుతున్నారని తమకు సమాచారం అందిం ద న్నారు. మైనర్ బాలురు తెలుగుదేశం నాయకుల పై హత్యాయత్నం చేయడం ఏమిటని? వారు ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తే తెలుగుదేశం నాయకులు, పోలీసులు పిల్లలను తీవ్రవాదులు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ కక్షలు ఉంటే తల్లిదండ్రులపై చూపాలని అభం శుభం తెలియని పిల్లలపై చూపడం సమంజసం కాదని వారన్నారు.



## విమాన ప్రమాదంపై మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి దిగ్భ్రాంతి

ప్రజాభూమి మార్కాపురం



గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా దురదృష్టకరం..అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ లోని మెడికల్ కాలేజీ మెస్ పై విమానం కూలడంతో విమానంలోని ప్రయాణికులతో పాటు మెస్ లోని దాదాపు 20 మంది మెడికోలు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది..ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలని,వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి తెలిపారు

## విమాన ప్రమాదంపై కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దిగ్భ్రాంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలని తెలిపారు..క్షతగాత్రులకు వెంటనే మెరుగైన వైద్య సదుపాయం అందించాలని కోరారు..మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆ బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని బొంతల కృష్ణ తెలిపారు

## విద్యార్థులు తమ సీటును ఖరారు తీసుకోవాలి

### ప్రిన్సిపాల్ బి ఏ ఆశలత వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం మండలం రాయవరం పంచాయతీ పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కళాశాలలోవిద్యార్థులు వెంటనే సీటును ఖరారు తీసుకోవాలని. మరియు ఇటీవల 5 వతరగతి మరియు ఇంటర్మీడియట్ (ప్రథమ సంవత్సరలో జరిగిన పరిక్షల్లో ఉత్తమ ర్యాయలు నా సాధించిన ఎంపిక ప్రక్రియ ప్రక్రియఅలా జరుగుచున్నది. ఎంపికైన విద్యార్థులకు వారి యొక్క మొబైల్ ఫోన్ కి మెసేజ్ వచ్చిన వెంటే అలాగే ఆ కళాశాల నుండి కళాశాలకు వచ్చి మనీటును ఖరారు చేసుకోవలసిందిగా ప్రిన్సిపల్ టి ఏ . ఆశాలత ఒకప్రకటనలోతలియజేశారుతెలియజేశారు .

## రైతు సదస్సులో పిఎండిఎస్ (మిశ్రమ పంట విధానం) పై అవగాహన

ప్రజా భూమి, తిరుపతి రూరల్



తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం అడపా రెడ్డిపల్లి గ్రామంలో డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అనంతరాజుపేట వారు చీనీ నిమ్మ పరిశోధన తిరుపతి వారి ఆధ్వర్యంలో శుక్రవారం రైతు సదస్సు నిర్వహించారు. రైతు సదస్సులో తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖం ఆదేశాల మేరకు పిఎండిఎస్,(మిశ్రమ పంట విధానం) కషాయాలు, జీవామృతం, ఘన జీవామృతం, ఇన్పుట్స్ స్టాళ్లు ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించారు. రసాయన వ్యవసాయ వల్ల కలిగే నష్టాలు, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు వాటి మధ్య వ్యత్యాసాలు, ఖర్చు దిగుబడిలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలకు వెరైటీ తోటలు, ఏటీఎం ఏ గ్రేట్ మోడల్స్ గురించి పూర్తిస్థాయిలో తెలియపరిచారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ రైతులకు శాస్త్రవేత్తలు అరటి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోరైతులు ప్రహ్లాద రెడ్డి, మురగారెడ్డి, మాధవరెడ్డి, యూనిట్ ఇంచార్జ్ అయ్యప్ప నాయుడు, మెంటర్ మిధున్ రెడ్డి, ఐ సి ఆర్ పి తరని , మహిళలు రైతులు పాల్గొన్నారు

## సూర్య ప్రభ వాహనంపై బద్రీ నారాయణుడుగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు





ప్రజాభూమి, రామచంద్రపురం

తిరుమల తిరుపతి అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 08.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు సూర్య ప్రభ వాహనంపై బద్రినారాయణ అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 05.00 గంటలకు శ్రీవారికి, అమ్మవార్లకు అభిషేకం ఏకాంతంగా నిర్వహించారు. అనంతరం 7.30 – 8.00 గం.ల మధ్య శ్రీవారిని వాహన మండపంలోకి వేంచేపు చేశారు. తదుపరి ఉ. 8.00 – 9.00 గం.ల మధ్య సూర్య ప్రభ వాహనంపై స్వామి వారు వివరించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారువాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, అర్చకులు,సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణి

ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం సొరకాయలపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ ను విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,రాత పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలమేరకు పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజు నుంచే యూనిఫాం,పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామని తెలిపారు.ఒక పక్క సంక్షేమం..మరో వైపు అభివృద్ధి గాడిన పెడుతూ తల్లికి వందనం పథకంముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. ఒకే కుటుంబం లో ఎంత మంది పిల్లలు చదువుతున్న అందరికీ తల్లుల ఖాతాలో 13 వేలు రూపాయిలు జమ అయిందనిఆయన తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయంతో విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికినగదు ఎంతగానోదోహదపడుతుందని అన్నారు. ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులుహరి శంకర్,పూర్వవిద్యార్థులు చెంగయ్యయాదవ్, మాజీఉప సర్పంచ్ చంద్రబాబు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## మైనర్ బాలికను వేధింపులకు గురిచేసిన తారకరత్నపై ప్రభుత్వం చట్టపర మైన చర్యలు తీసుకోవాలి

### వడ్డెర సంఘం ధర్మవరం పట్టణ అధ్యక్షులు దేరంగుల అంజి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



అన్నమయ్య జిల్లా రాయచోటి మిట్టమీద పల్లిలో వడ్డే కులానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన ఘటనపై స్పందించిన శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం వడ్డెర సంఘం పట్టణ అధ్యక్షులు దేరంగుల అంజి వడ్డెర కార్యాలయం నందు మీడియా సమావేశం లో మాట్లాడుతూ, నిన్నటి రోజున అన్నమయ్య జిల్లా రాయచోటి మిట్టమీద పల్లెలో వడ్డే కులానికి చెందిన మైనర్ బాలికను వేధింపులకు గురి చేసిన తారకరత్న పై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మునుముందు ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం వేడుకలకు రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఎంపిక చేసిన రెడ్ క్రాస్ సొసైటీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి











ధర్మవరం పట్టణానికి చెందిన రక్త బంధం ట్రస్టు రజిని ట్రస్టు సభ్యులకి సమాజ సేవ కోసం ఉమ్మడి జిల్లాలో అధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు అనంతపూర్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం జూన్ 14న అనంతపూర్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రత్యేక ప్రకటన విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ, 2024 సంవత్సరం నుంచి 2025 సంవత్సరం వరకు దాదాపు జిల్లాలో వివిధ బ్లడ్ బ్యాంకులకు దాదాపు 13 మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది దాదాపు 600 యూనిట్ పైనే ఈ యొక్క రక్తాన్ని సేకరించి వివిధ బ్లడ్ బ్యాంకులకు అందించడం జరిగింది. ముఖ్యంగా డయాలసిస్ బాధితుల కోసం మరియు తలసేమియా చిన్నారుల కోసం ఈ యొక్క కార్యక్రమం చేయడం జరుగుతుంది.

నిస్వార్థమైన సేవలు గుర్తించి రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు సభ్యులు 16 వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్,కన్నా వెంకటేష్, చిప్పల చంద్రశేఖర్,తరిమెల భాగ్యలక్ష్మి, శ్రీ వాసవి రక్తనిధి ఆర్యవైశ్య యువజన సంఘం అనుబంధ సంస్థ కొత్తూరు జూటూరు మహేష్ బాబు కన్వీనర్ ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినందుకు ధన్యవాదములు తెలియజేస్తు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఇందిరమ్మ కాలనీలో ఆర్వో ప్లాంట్ కు భూమి పూజ చేసిన నియోజకవర్గ మంత్రి, ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని ఇందిరమ్మ కాలనీలో పరిశుద్ధ త్రాగునీటి సరఫరా కోసం రివర్స్ ఆస్మోసిస్ (ఆర్వో) ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలో ఘనంగా భూమిపూజ కార్యక్రమానికి ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ, కాలనీవాసులకు పరిశుద్ధమైన త్రాగునీరు అందించడం మంత్రి ముఖ్య లక్ష్యం అని, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఆయన అహర్నిశంగా శ్రమిస్తున్నారు అని తెలిపారు. మంత్రి మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ ఆర్వో ప్లాంట్ నిర్మాణం ద్వారా కాలనీవాసులకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది అని పేర్కొన్నారు. కాలనీవాసులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ, శుద్ధి నీటి ప్లాంట్ ద్వారా మా ఆరోగ్య భద్రతకు తోడ్పాటు లభిస్తుంది అని, ఈ గొప్ప పనికి కారకులైన మంత్రి కు, హరీష్ బాబు కీ, సంస్కృతి స్వచ్ఛంద సంస్థకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, రవీంద్ర రెడ్డి, నాగార్జున,చిలకల సుధాకర్, పూలకుంట్ల మహేష్, నరసింహా యాదవ్, శ్రీ రాములు, అది రెడ్డి, కుళ్లాయప్ప నాగమణి, సరస్వతి, రాములమ్మ స్థానిక కాలనీవాసులు, సేవాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరమునకు విశేష స్పందన

### ఏఐఎస్బి నిడిమామిడి విష్ణు నారాయణ

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి





మండల పరిధిలోని దర్శనిమల గ్రామంలోని పంచాయతీ కార్యాలయం (ప్రభుత్వ పాఠశాల ఎదురుగా) నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం పట్ల ఏఐఎస్బి నాయకుడు నిడిమామిడి విష్ణు నారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామ ప్రజల ఆరోగ్యం కొరకే ఇటువంటి శిబిరాలు పలుసార్లు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరంలో దర్శనమల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ కూడా 85 మంది పాల్గొని వైద్య చికిత్సలను అందుకున్నారని తెలిపారు. అనంతపురంలోని కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యులు రోగులకు వైద్య చికిత్సలను అందించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ శిబిరంలో జి ఆర్ పి ఎస్, బిపి, ఈసీజీ, 2డి ఎకో తదితర వాటికి ఉచితంగా పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో గుండెనొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, చాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలకు వైద్యులు చక్కటి వైద్య చికిత్సలను అందిస్తూ తగిన ఆరోగ్య నియమాలు కూడా తెలపడం జరిగిందన్నారు.ఈ ఉచిత గుండె వైద్య శిబిరం వల్ల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తోందని ఈ శిబిరంలో గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ‘తల్లికి వందనం’లో కోతపై ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్




తల్లికి వందనం పథకంలోని నిబంధనలు పెట్టడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో ఎస్ఎఫ్ఐ కమిటీ నాయకులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఈరేష్ మాట్లాడుతూ, 2024 ఎన్నికలప్పుడు ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి విద్యార్థికి ఎలాంటి నిబంధన లు లేకుండా రూ.15 వేలు నేరుగా తల్లి బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామని చెప్పారన్నారు. అయితే ప్రస్తుతం తల్లికి వందనం అమలు కోసం ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలు చూసి ఆందోళనకు గురవుతున్నారని మండిపడ్డారు. అధికారులు, మంత్రుల సమావేశాల సందర్భంలో ప్రస్తావన రాని జీఓ 26, 27 నిన్నటికి నిన్న గుర్తుకు రావటానికి గల కారణం ఈ పథకానికి అర్హులుగా ఉన్న విద్యార్థులను అనర్హులుగా గుర్తించడానికి చేసిన కుట్రపూరిత చర్యేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో యూడైస్ డేటానే ప్రామాణికంగా విద్యార్థుల జాబితాను తయారు చేయకుండా కేవలం రాష్ట్ర వ్యాప్తంగా 67.27,164 మంది లబ్దిదారులని చెప్పి, అందులో కూడా ఇచ్చేది మాత్రం 54,94,703 మందికి అంటే నిలువున విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడమేనని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ అధికారి సమగ్రమైన విద్యార్థుల సమాచారాన్ని సేకరించి ఒకటవ తరగతి నుండి ఇంటర్ మొదటి సంవత్స రంలో చేరబోయే విద్యార్థులకు తల్లికి వందనం రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాఠశాల, కళాశాల అభివృద్ధి పేరుతో కోత విధించకుండా ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కన్వీనర్ ఆఫ్రిద్, కో కన్వీనర్ అజ్మల్, నాయకులు ఉమేష్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యోగాభ్యాసం పట్ల అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పట్టణంలోని ధ్యాన్ చంద్ క్రీడా మైదానంలో నేడు యోగా అభ్యాసం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భముగా ఈ నెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాల మేరకు ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం గత నెల 21వ తేదీ నుంచి ఈనెల 21వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగముగా డెమో యోగా కార్యక్రమం ముద్దనూరు రోడ్డులోని వై. యస్. ఆర్ క్రీడా ప్రాంగణం లోని హాకీ మైదానం ఉదయం ఆరు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రముఖులతోపాటు అధికారులు సచివాలయ సిబ్బంది పుర ప్రజలు పాల్గొంటారని ఆయన తెలిపారు

## మండల వైకాపా వాలంటరీ వింగ్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండల వైకాపా వాలంటరీ వింగ్ అధ్యక్షుడు సూరిజన్మదిన వేడుకలను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యేచెవిరెడ్డి భాస్కర్ రెడ్డికార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూరిని శాలువతో సత్కరించిఅభినందనలు తెలియ జేశారు. తదుపరి యువనేత హర్షిత్ రెడ్డి సూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో శివ,సిద్ధిక్ భాష,ప్రేమ్ కుమార్, సాయి,ముని,మహేష్ పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677